ong-5_ong-5.qxd 2/22/2026 11:47 PM Page 1





ప్రకాశం
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## సమ్మె కాలపు వేతనాల చెల్లింపుకు జీవో జారీ

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



2025. జూన్ 12 నుండి. 22 వరకు.. ఇంజనీరింగ్ కార్మికులకు వేతనాలు పెంచాలని.. పారిశుద్ధ్య కార్మికు సంక్షేమ పథకాల అమలు చేయాలని.. సమ్మె చేయడం జరిగింది. ఈ సమ్మెకాలపు వేతనాలను చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం. జీవో నెంబర్ 137 ను తేదీ ఫిబ్రవరి 10. జీతం చెల్లించమని జీవో చారీ చేయడం జరిగింది.. తేదీ ఫిబ్రవరి 13 న అన్ని మున్సిపల్ కమిషనర్లకు.. మున్సిపల్.. సిడిఎంఏ సర్క్యులర్ జారీ చేయడం జరిగింది ఈ సమ్మె కాలపు జీతాలు చెల్లించాలని ఒంగోలు నగరపాలక కమిషనర్ డాక్టర్ కే వెంకటేశ్వరావు కి.. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్( సిఐటియు ). నగర కమిటీ ఆధ్వర్యంలో జీవోలు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ జీవోలు జారే చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి మున్సిపల్ శాఖ మాత్యులు.. పి నారాయణ కి ఉన్నతాధికారులకు ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ( సిఐటియు) మున్సిపల్ ఒంగోలు మున్సిపల్ నగర కమిటీ తరఫున అభినందనలు తెలియజేస్తున్నాము కమిషనర్ కి వినతి పత్రం ఇచ్చిన వారిలో సిఐటియు ఒంగోలు నగర కన్వీనర్ టి మహేష్ మున్సిపల్ జిల్లా కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు జీ నరసింహం టి విజయమ్మ ఆర్ శ్రీను ఎం బాబు కే మోహన్ రావుటి రమేష్ పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద ఎంపికైన లబ్ధిదారులు వారికి అందిన ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొని తగిన మేలు పొందాలని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు అన్నారు ఆదివారం ఒంగోలు లోనే తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు 58 మంది లబ్ధిదారులకు 67 లక్షల 21 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు ఎమ్మెల్యే దామచర్ల పంపిణీ చేశారు ఈ సందర్భంగా లబ్ధిదారులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ కుటుంబ ఆరోగ్య అవసరాలు దృష్ట్యా మంజూరైన నిధులను వినియోగించుకోవలసిందిగా కోరారు ఆర్థికంగా ఇబ్బందులు పడు తున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద అర్హులైన వారందరికీ తక్షణమే రుణం సహాయం మంజూరు అవుతుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్థిక కుటుంబ ఆరోగ్య ఖర్చులు నిమిత్తం అత్యవసరంగా సహాయం కోరే వారందరికీ ఒంగోలు నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే వేలాది మందికి సీఎం సహాయ నిధి అందిందన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యవేక్షణలో నిజమైన లబ్ధిదారులందరికీ సీఎం సహాయనిది కింద సాయం అందుతుందన్నారు ఈ సందర్భంగా తమకు సహాయం అందజేసిన ఒంగోలు శాసనసభ్యులు దామ చర్ల జనార్ధన్ రావుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

## నేరాల నియంత్రణకు, కొండపిలో పోలీసులు జరిపిన కార్డన్ సెర్చ్

**కొండపి, ప్రభాతవార్త**



నేరాల నియంత్రణ కొరకు ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా చేపట్టిన కాటన్ మరియు చర్చ్ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ కేంద్రమైన కొండపిలో సీఐ సోమశేఖర్ ఆధ్వర్యంలో కాటన్ చేర్చి (తనిఖీలు) నిర్వహించారు. ఆదివారం కొండేపి బీసీ కాలనీలో కార్డెన్ అండ్ సెర్చ్ (తనిఖీల )నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కొండేపి సి.ఐ జి. సోమశేఖర్, కొండేపి, పొన్నలూరు ఎస్సైలు ప్రేమ్ కుమార్, పి. సత్యనారాయణ సిబ్బంది 30 మంది పోలీసులతో ఈ ఆపరేషన్ నిర్వహించారు. ప్రజల భద్రతను కాపాడటం గంజాయి కోసం తనిఖీ, బెల్టు షాపులు నిర్వహణ అరికట్టడం మరియు నేరాలను అదుపు చేయడమే లక్ష్యంగా ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు కాలనీలోని ప్రతి ఇంటిని అనుమానిత వ్యక్తులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేని 28 ద్విచక్ర వాహనాలను 5 ఆటోలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 33 వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజలు తమ వాహనాలకు సంబంధించిన ఒరిజినల్ పత్రాలను ఎల్లప్పుడూ కలిగి ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తులు లేదా అనుమానాస్పద వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. గంజాయి విక్రయించడం సేవించేటు వంటి వ్యక్తుల గురించి సమాచారాన్ని కనుగొనడం, బెల్ట్ షాపుల నిర్వహణ అరికట్టడం, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఇలాంటి ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.

## యువత సృజనాత్మకంగా ఆలోచించాలి

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**

గ్రామీణ యువత విద్యా నైపుణ్యాలు, మానసిక ధైర్యంతో పాటు సృజనాత్మకంగా ఆలోచించే విధానంతో ఎదగాలని, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గాదంశెట్టి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఒంగోలు క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రధానమంత్రి మన్ కీ బాత్ కార్యక్రమసమావేశంలో మాట్లాడుతూ గాదంశెట్టి శ్రీనివాసులు విద్యార్థులకు ఒక సూచన చేశారు .చదివే నైపుణ్యాలను దృష్టిలో పెట్టుకొని సృజనాత్మకంగా ఆలోచించాలని తెలుపుతూ ,మానసిక దృఢత్వంతో ఈ ప్రపంచంలో ఎందరో వ్యక్తులు తమకు మించిన పనులు ఎన్నో చేశారని



ప్రధానమంత్రి మన్ కీ బాత్ కార్యక్రమాన్ని విద్యార్థులకు ఉపకరించేలా తయారు చేశారని అలాగే సృజనాత్మక నైపుణ్యాలను పెంపొందించుకున్న విద్యార్థులకు స్టార్ అప్ కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహించి ప్రోత్సహిస్తుందని గతంలో ఎందరో ఈ అవకాశాలను అందిపుచ్చుకొని ఎదిగారని ,అలాగే ఈనాటి యువత కూడా సరిగ్గా నిర్ణయం తీ సుకొని తన జీవన పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, కొత్తగా ఆలోచించి దేశానికి ,ప్రపంచానికి ఉపయోగపడే సరికొత్త ఊహల్ని ముందుకు తీసుకురావాలని చెప్పారు. ఈ చర్చిలో భాగంగా మంకీ బాత్ జిల్లా కో కన్వీనర్ లచ్చుంశెట్టి టేగ్రా మాట్లాడుతూ పర్యావరణాన్ని మనం కాపాడుకునేటువంటి సమయం ఆసన్నమైందని, అరుణాచల ప్రదేశ్ లోని యువత నడుము కట్టి 11 లక్షల కిలోల చెత్త ను ఎత్తివేసారని పర్యావరణ మార్పుకు నాంది సాధారణంగానే ఉంటుందని ,చిన్న చిన్న మార్పులు, పెద్ద పెద్ద సమస్యలను దూరం చేస్తాయని తెలిపారు. మాకినేని అమరశింహం మాట్లాడుతూ మన జిల్లాలో నైపుణ్యం కలిగిన యువత ఉందని సినిమాలకు ఇతర మారకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎంతవరకు దూరంగా ఉంటే మనం ,మన కుటుంబం అంత గొప్పగా ఎదుగుతుందని ఇటీవల అనంతపురంలో రైతులు చెరువులు బాగు చేసుకుని ఎంతో ఫలసాయాన్ని పొందుతున్నారన్నారు. క్విజ్ కాలేజీ అధినేత కళ్యాణ చక్రవర్తి సేగ్గం శ్రీనివాస రావులు మాట్లాడుతూ ఏ ఇంజనీరింగ్ స్టూడెంట్ అయినా ఏ డిగ్రీ స్టూడెంట్ అయినా చదువుతోపాటు సృజనాత్మకంగా ఆలోచించినట్లయితే ప్రతిరోజు ఒక కొత్త విషయం నేర్చుకున్నట్లయితే విద్యార్థి జీవితం వెలిగి కుటుంబం సమాజం ప్రాంతం అంతా సౌభ్రాతృత్వంగా మారుతుందని విలువలతో జీవితాన్ని గడపాలని విద్యార్థులను ఉద్దేశిస్తూ తెలిపారు .ఈ కార్యక్రమంలో క్విస్ కాలేజీ విద్యార్థులకు మల్టిపుల్ పేపర్ ఇచ్చి అందులోని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని బహుమతులను గెలుచుకొని ప్రతిజ్ఞ చేశారు. మేము కూడా సమాజానికి మాదైన సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యూ స్ కాలేజీ లెక్చరర్స్ ,టూటర్స్ పాల్గొని మంకీ బాత్ కార్యక్రమాన్ని వీడియో ద్వారా చూయించి విద్యార్థులను ఆనందపరిచారు.

## ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ఘననివాళి

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం స్టెప్ ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు శ్రీ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటానికి జిల్లా రెవెన్యూ అధికారి చిన్న ఓబులేసు, స్టెప్ సీఈఓ పి. శ్రీమన్నారాయణ పుష్పమా లలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్, స్టెప్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# తడారుతున్న పట్టణ గొంతులు

- *శివారు కాలనీలలో రోజులు తరబడి నీరివ్వని నగరపాలక సంస్థ*
- *20 కాలనీల్లో నీటి కొరత ఏర్పడిన పట్టించుకోని మున్సిపల్ అధికారులు*

**ఒంగోలు, ప్రభాతవార్త**

మంచినీటి వనరులు(సమ్మర్ స్టోరేజ్) ట్యాంకులు అడుగంటుతున్నాయి. ఎండలు పెరిగితే వేగంగా ఇంకిపోనుంది. ఇప్పటికే పట్టణ శివారు కాలనీలకు మంచినీరు సరిగ్గా అందడం లేదు. వేసవిలో దాహం కేకలు మరింత పెరిగే అవకాశం ఉంది. ఇప్పటి వరకు ప్రత్యామ్నాయ ప్రణాళికలు ప్రచురించలేదు. గతంలో పురపాలికలకు వచ్చే ఏసీ గ్రాంటు వైకాపా పాలనలో నిలిచిపోయింది. కూటమి ప్రభుత్వంలోనైనా విడుదల చేసి వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చేయాలని పురజనం విన్నవిస్తుంది. నగరంలో మూడు రోజులకు ఒక సారి నీరందిస్తున్నారు. కొన్ని శివారు ప్రాంతాల్లోని 20 కాలనీలకు నీటి సరఫరా సక్రమంగా జరగడం లేదు. అగ్రహారంలో 5వేల మందికి నీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని ఆ ప్రాంత వాసులు గగ్గోలు పెడుతున్నారు. ఒక్క మాజీ కౌన్సిల్ నీటి సరఫరా విషయంలో ట్యాంకర్లతో నీటిని తోలుకుని కొంత మందికి సరఫరా చేసి కొంత మందికి సరఫరా చేయడం లేదన్న ఆరోపణలు వస్తున్నారు. రోజు 160 మిలియన్ లీటర్ల నీరు అవసరం కాగా, 95మిలియన్ లీటర్ల సరఫరా చేస్తున్నారు. సాగర్‌లో నీటి వనరులు లేకపోవడంతో వేసవిలో ఇక్కట్లు అధిగమించేందుకు సమ్మర్ స్టోరేజి ట్యాంకులు నిల్వ చేస్తేనే ఆధారం. నగరంలో 50డివిజన్లు ఉన్నాయి. నగరంలోని దాదాపు 37 శివారు ప్రాంతాల ప్రజలు నీటి కోసం అవస్థలు పడుతున్నారు. బాలాజీ నగర్, పీర్లమాన్యం, చైతన్యకాలనీ, మోటారు ఉదయం కాలనీ, అశోక్ నగర్ ప్రజలు నీటి కోసం నానా అవస్థలు పడుతున్నారు. ఎస్ఎస్ ట్యాంకుల్లో సగానికి పైగా నీటి సామర్థ్యం తగ్గిపోవడంతో రానున్న వేసవిలో నీటి ఎద్దడి నుంచి బయట పడేందుకు అధికారులు ఇప్పట్నించే సన్నద్ధం కావాలని పలువురు కోరుతున్నారు. వెంకటేశ్వర కాలనీతో పాటు కొన్ని కాలనీల పరిస్థితి నీటి ఎద్దడితో సతమతమవుతున్నారు. వెంకటేశ్వర కాలనీ 4,5 లైన్లతో పాటు అదే డివిజన్‌లోని ముస్లిం బజారు 1 నుంచి 5 వరకు నీళ్లు రాక అల్లాడిపోతున్నారు. పైపు లైన్‌లు సక్రమంగా లేని కొన్ని ప్రాంతాల్లో పైపులైన్లు ఉన్నా నీరు ఇవ్వకుండా ఉండే కొన్ని ప్రాంతాల్లో ప్రజలు నీటి కోసం రాత్రింబవళ్లు నిద్రహారాలు మాని నీరు ఎప్పుడు వదులుతారని ఎదురు చూస్తు న్నారు. ఒంగోలు నగరం దప్పిక తీరాలా కడుపారా మంచినీరు తాగలేని దయనీయ పరిస్థితుల్లో ఉన్నారు. నగరంలోని పలు శివారు ప్రాంతాలు తాగునీటి కోసం కటకటలాడుతున్నాయి. కొన్ని వార్డుల్లో రోజుమార్చి రోజు నీళ్లు ఇస్తుండగా మరి కొన్ని ప్రాంతాల్లో మూడు రోజులకు ఒక సారి నీళ్లు ఇస్తున్నారు. ఏ సమయానికి నీళ్లు వదులుతామనేది చెప్పకపోవడంతో ఆ ప్రాంత వాసులు నీళ్ల కోసం ఎదురుచూస్తున్నారు. ఎప్పుడు వదులుతారో తెలియని పరిస్థితి ఏర్పడింది. నగర పాలక సంస్థ అధికారులు నిత్యం చెప్పున్న మాటలకు వాస్తవ పరిస్థితులకు పొంతన లేకుండా ఉంది. కొన్ని ప్రాంతాల్లో 15 రోజులు కూడా రాని పరిస్థితి నెలకొంది. ఫిబ్రవరి ఆఖరు వస్తున్నా ఎండలు ఇంకా ముదురుతున్నా నీటిపరిస్థితి ఎలా ఉంటుందోనని నగర వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎస్ఎస్ ట్యాంకు -1లో పూర్తి నీటి సామర్థ్యం 1950 మిలియన్ లీటర్లు. ప్రస్తుతం ఉన్న నిల్వ 1120 మిలియన్ లీటర్లు. ఎస్ఎస్ ట్యాంకు-2లో పూర్తి స్థాయి నిల్వ సామర్థ్యం 13550 మిలియన్ లీటర్లు. కానీ ప్రస్తుతం ఉన్న నీటి నిల్వ కేవలం 1650 మిలియన్ లీటర్లు మాత్రమే. నగరంలోని అగ్రహారం రైల్వే గేటు అవతల కాలనీ ప్రజల పరిస్థితి మరింత దారుణంగా. అగ్రహారం రైల్వే గేటు అండర్ పాస్ నిర్మాణం మొదలై రెండు నెలలు కావస్తుంది. పనులు ప్రారంభానికి 15 రోజులు ముందే ఆ డివిజన్ ప్రాంతాలకు చెందిన బాలాజీ నగర్, పోతురాజుపాలెంతో పాటు డివిజన్లలోని అనేక ప్రాంతాలకు రక్షిత మంచినీటి సరఫరా చేసే పైపులైన్ పీకేశారు. దాంతో అప్పట్నించి ఒంగోలు నగర పాలక సంస్థ అధికారులు ట్రాక్టర్లు, ట్యాంకర్ల ద్వారా మంచినీటిని అందజేస్తామని చెప్పారు. దానిని ఒక కాంట్రాక్టర్ ద్వారా నీటిసరఫరా చేస్తున్నారు. వారానికి ఒక సారి ట్యాంకర్లను పెట్టి అతనికి నచ్చిన వారికి సరఫరా చేస్తూ కొన్ని ప్రాంతాలను వదిలేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఒంగోలు నగరంలో 3 లక్షలకు పైగా జనాభా నివసిస్తున్నారు. వేసవి ప్రణాళిక ఇంకా రూపొందించినట్లు దాఖలాలు లేవు. ఇప్పటికైనా నగర పాలక సంస్థ అధికారులు స్పందించి శివారు ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని నగర పాలక సంస్థ అధికారులను కోరుతున్నారు. పలానా ప్రాంతానికి ఏ సమయానికి నీటిని సరఫరా చేస్తున్నారని సచివాలయ సిబ్బంది గ్రూపుల్లో మెసేజ్‌లు పెడితే ఆ సమయానికి ఆ కాలనీలకు చెందిన ప్రజలు నీటిని పట్టుకుంటారు. గతంలో ఇలాగే చేసేవారు. ఈ మధ్య కాలంలో అలా చేయడం లేదు. దాంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కొందరు మున్సిపల్ వాటర్ వర్క్స్ వారికి ఫోన్ చేస్తే స్విచాఫ్ చేసుకుని ఉంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఏ సమయాన, ఏ వార్డు, ఏ కాలనీకి నీటిని సరఫరా చేస్తున్నారో తెలియజేయాలని నగర ప్రజలు అధికారులను కోరుతున్నారు.




# భక్తుల మనోభావాలను వైకాపా దెబ్బతీస్తుంది

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఒంగోలు నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్య క్షులు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, జనసేన నాయకులు కంది రవిశంకర్, బీజేపీ జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసులు మీడియా సమావేశం నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ అత్యున్నత చట్టసభ అయిన శాసనమండలిలో వెంకటేశ్వరస్వామి చిత్రపటాల పట్ల వైసీపీ నాయకులు ప్రదర్శించిన నిర్లక్ష్య వైఖరి భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసింది అని తెలిపారు. దేవుడి చిత్రపటాలను బూట్లు, చెప్పులతో పట్టుకోవడం, అనంతరం వాటిని నిర్లక్ష్యంగా విసరడం అత్యంత హేయమైన చర్య. ప్రజల విశ్వాసాలు, ఆధ్యాత్మిక విలువలు, సంప్రదాయాలను గౌరవించడం ప్రతి ఒక్క ప్రజాప్రతినిధి బాధ్యత అని అన్నారు. ప్రజాస్వామ్య విలువలు, మత సామరస్యాన్ని దెబ్బతీసే విధానాలను ప్రజల ముందు ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. అన్ని మతాలను గౌరవిస్తూ సమాజంలో శాంతి, సామరస్యాన్ని కాపాడటం మనందరి బాధ్యత, మీడియా ఈ అంశాన్ని బాధ్యతాయుతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరుతున్నాను అని తెలియజేశారు. మీడియా సమావేశంలో వైసీపీ ప్రజా ప్రతినిధులు ప్రవర్తించిన తీరును స్క్రీన్ మీద వేసి ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీవీ సుబ్బయ్య మాస్టర్ 103వ జయంతి వేడుకలు





**సంతనూతలపాడు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

సంతనూతలపాడు మండలం పేర్నమిట్టలోని సుబ్బయ్య మాస్టర్ హైస్కూల్ ఆవరణలో ఆదివారం రాత్రి బీవీ సుబ్బయ్య మాస్టర్ 103వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య సలహాదారులు, రిటైర్డ్ హెచ్ఎం సంధిరెడ్డి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. మొదట సుబ్బయ్య మాస్టర్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. విద్యార్థులు సోషల్ మీడియాకు బానిస కాకుండా ఇష్టంతో కష్టపడి చదివి ముందంజలో నిలవాలని బీవీ సుబ్బయ్య హైస్కూల్ సెక్రటరీ, కరస్పాండెంట్ బొడ్డు కోటిలింగం తనయుడు విద్యావేత్త బొడ్డు రవి ప్రసాద్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. సుబ్బయ్య మాస్టర్ ఆశ్రయ సాధనకు ప్రతి ఒక్కరూ ముందంజలో నిలవాలన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల యెడల భయం ఉండాలని లేని పక్షంలో క్రమశిక్షణ కోల్పోతారని పాఠశాల ముఖ్య సలహాదారులు సంధిరెడ్డి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మాస్టర్ సుబ్బయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్క విద్యార్థి భాగా చదివి ముందంజలో నిలవాలని అన్నారు. సుబ్బయ్య మాస్టర్ పాఠశాలకు క్రమశిక్షణకు ఎంతో పేరుగలదని పాఠశాల కమిటీ వైస్ ప్రెసిడెంట్ నల్లూరి కృష్ణారావు తన ప్రసంగంలో పేర్కొన్నారు. సమాజ శ్రేయస్సు, వ్యక్తి శ్రేయస్సు కొరకు సుబ్బయ్య మాస్టర్ పాఠశాలను ఏర్పాటు చేశారన్నారు. డీఎస్సీలో ఎక్కువ మంది సుబ్బయ్య మాస్టర్ పాఠశాలలో చదివిన విద్యార్థులే నేడు ఉపాధ్యాయులుగా ఉన్నారన్నారు. బట్టి విధానానికి దూరంగా విద్యార్థులు ఉండాలన్నారు. మాస్టర్ సుబ్బయ్య ఆశయ సాధన కొరకు విద్యార్థులు కష్టపడి భాగా చదివి సమాజానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ఈనెల 22న ఒంగోలులో జరిగిన సుబ్బయ్య మాస్టర్ పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళన వేడుకల్లో పేర్నమిట్టలోని పాఠశాల ఆవరణలో 2028 ఫిబ్రవరి 22వ తేదీన సుబ్బయ్య మాస్టర్ కాంస్య విగ్రహం ఏర్పాటుకు అందరూ తీర్మానించారని నల్లూరి కృష్ణారావు పేర్కొన్నారు. మాస్టర్ సుబ్బయ్య పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు చేయూతతో ఈ కాంస్య విగ్రహం ఏర్పాటుకు నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. ఇందుకు పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బొడ్డు కోటిలింగం అనుమతితో మాస్టర్ సుబ్బయ్య విగ్రహం పాఠశాలలో ఏర్పాటుకు పూర్వ విద్యార్థులు తీర్మానించారన్నారు. ఈ సందర్భంగా ప్రీ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ పోటీలలోని విజేతలకు, ఆటల పోటీలలో విజేతలకు ఈ సందర్భంగా బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీఅండ్ కరస్పాండెంట్ బొడ్డు కోటిలింగం, విద్యావేత్త పాఠశాల కమిటీ ట్రెజరర్ బొడ్డు రవిప్రసాద్, రిటైర్డ్ లెక్చరర్ ఎస్‌వి సత్యనారాయణ, రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎంవీ కృష్ణయ్య, ఏపీటీఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఇండ్ల విజయ్ సారధి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పండు ఈగల జోరు మామిడి రైతుల బేజారు

**ఉలవపాడు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

మామిడి తోటలపై పండు ఈగ విజృంభిస్తుండడంతో మామిడి రైతులు బేజారు అవుతున్నారు. ప్రస్తుత సంవత్సరం వరుస వర్షాల కారణంగా ప్రకృతి వైపరీత్యాలతో పూతలు ఆలస్యంగా వచ్చాయి. పూతలు వచ్చాయి అనుకునే లోపు పండుఈగ ఇప్పుడిప్పుడే తాండవమాడుతుంది .ఈ ప్రాంతంలో సుమారు పదివేల ఎకరాల్లో మామిడి తోటలు విస్తరించి ఉన్నాయి. తోటలను ప్రతి ఏటా కవులు రైతులు కొనుగోలు చేస్తుంటారు. పూతలు ఆలస్యంగా వస్తుండడం వల్ల తోటల కొనుగోలు మందగించింది. ప్రస్తుత సంవత్సరంలో తోటలను 60 శాతం లోపే కవులు రైతులు కొనుగోలు చేశారు. మిగిలిన తోటలు రైతుల చేతుల్లోనే నిలిచిపోయాయి. పూతలు వచ్చిన దగ్గరనుంచి పురుగు ఆశించకుండా ఉండేందుకు ఇప్పటికే ఒక్కొక్కరు మూడు నుంచి నాలుగు సార్లు పురుగు మందులు పిచికారి చేశారు. అయినా అక్కడక్కడ తోటల్లో పండు ఈగ కనిపిస్తోందని రైతులు ఆవేదన చెందుతున్నారు. మరో నెల రోజులు ఆగితే గాని పూతలు పిందెలుగా రూపాంతరం చెందే అవకాశం ఉంది. మరోవైపు మంచు కురుస్తుండడం వల్ల తేనెమంచు పురుగు ఆశిస్తుందని ఆవేదన చెపుతున్నారు. ప్రస్తుతం తోటల్లో 70 నుంచి 80 శాతం పూతలు వచ్చాయి. వీటిని కాపాడుకునేందుకు రైతులు పది రోజులకోసారి మందులు పిచికారి చేయాల్సి వస్తుందని వాపోతున్నారు. పిందెలుగా రూపాంతరం జండాలంటే మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే.



## మాఫియా దందా.. ఆగేదుందా..?

- సిగరెట్లు, గుట్కాలు బ్లాక్
- జనవరి నుంచి అక్రమాలకు తెర

**ఒంగోలు, ప్రభాతవార్త**

జిల్లాలో పొగాకు మాఫియాకు కళ్లెం వేసేవారే కరువయ్యారు. కోట్లు దోపిడి సాగిస్తున్న కళ్లకుగంతలు కట్టుకున్నారు. మాఫియా ఇచ్చే మామూళ్లకు అలవాటు పడిన అధికారులు యధేచ్ఛగా ధరల బాదుడు కొనసాగుతున్నా అటు వైపు కన్నెత్తి చూడడం లేదు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఈ దోపిడి ఏకంగా కోట్లలో సాగుతున్నా నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. గుట్కా, సిగరెట్లు, పాన్ మసాలా విక్రయాల్లో సాగుతున్న దందా ఇది. బహిరంగ విపణిలో 170 ఉన్న సిగరెట్ ప్యాకెట్‌ను రూ.220 నుంచి రూ.240 వరకు విక్రయిస్తున్నారు. రిటైల్ ధర రూ.25గా నిర్ణయించారు. వాస్తవంగా ఎమ్మార్పీ ధర కంటే పది రూపాయలు తక్కువకే డీలర్లు, వ్యాపారులు అమ్మాల్సి ఉండగా వారే అత్యధిక ధరలకు విక్రయిస్తున్నారు. కేంద్ర బడ్జెట్‌లో గుట్కా, పాన్ మసాలా, సిగరెట్, ఇతర పొగాకు ఉత్పత్తులపై ఈసారి భారీగా ధరలు పెంచుతారన్న ఊహాగానాలు ఊపందుకున్నాయి. డిసెంబర్ నుంచే వీటిని బ్లాక్ చేయడంపై మాఫియా దృష్టి సారించి కృత్రిమ కొరత సృష్టించారు. జనవరి నుంచి 35శాతం నుంచి 40శాతానికి చేరుకుంది. నేటికి ధరల బాదుడు కొనసాగుతూనే ఉంది. జిల్లాలో ప్రధానంగా సిగరెట్లు, గుట్కాలు సరఫరా చేసే డీలర్ల వద్ద భారీగా నిల్వలు ఉన్నాయి. పాత సరుకులు బ్లాక్ చేసి అత్యధిక ధరలకు అమ్ముతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఒంగోలు, అద్దంకి, కందుకూరు, సింగరాయ కొండ, మార్కాపురం, కనిగిరి, పొదిలి, దర్శి, గిద్దలూరులో కోట్ల సరుకును దాచి ఉంచినట్లు సమాచారం. సిగరెటు అలవాటు ఉన్న వారు పెరిగిన ధరలతో బెంబేలెత్తిపోతున్నారు. అటు జేబులు గుళ్ళ చేసుకోలేక ఇటు సిగరెట్ తాగడం మానలేక ఉక్కిరిబిక్కిరి అయిపోతున్నారు.

## రోడ్డుప్రమాదంలో వ్యక్తి మృతి

**కొత్తపట్నం ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**



కొత్తపట్నం నుంచి గుండంమాల వైపుగా బైకుపై వెళ్తున్న వ్యక్తి మోటుమాల గ్రామం వద్ద ఆదివారం రాత్రి రోడ్డు మీద మట్టికువ్వను ఎక్కించడంతో బండి అదుపుతప్పి కింద పడడంతో తల రాయికి తగల డంతో అక్కడికి అక్కడే మృతి చెందాడు. మృతుడి వివరాలు రేవు సురేష్ తండ్రి చటారయ్య వయసు 40 గుండమాల గ్రామానికి చెందిన వ్యక్తి, ఇతనికి ఇద్దరు మగ పిల్లలు ఇతను కూలిపని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు సమాచారం.

# ఇంటర్మీడియట్ పరీక్షలకు సర్వం సిద్ధం

## - చీఫ్ సుధాకరరావు



**బల్లికురవ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**
స్థానిక జూనియర్ కళాశాలలో నేటి నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కోసం సర్వం సిద్ధం చేసినట్లు ఎగ్జామ్ చీఫ్, కళాశాల ప్రిన్సిపాల్ సుధాకరరావు తెలియజేశారు. గత విద్యా సంవత్సరం నుండి స్థానిక జూనియర్ కళాశాలకు పరీక్షల కేంద్రాన్ని మంజూరు చేశారు. గత ఏడాది వలపర్ల మాగుంట సుబ్బరామిరెడ్డి జూనియర్ కళాశాల విద్యార్థులు వలపర్ల ఉన్నత పాఠశాల విద్యార్థులు, స్థానిక కస్తూరిబా జూనియర్ కళాశాల విద్యార్థులు, బల్లికురవ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిపి పరీక్షలు నిర్వహించారు. ఈ ఏడాది వలపర్లలోని రెండు కళాశాల సిబ్బంది మార్టూరుకు వెళ్ళనున్నారు. స్థానిక జూనియర్ కళాశాలలోని విద్యార్థులు 76 మంది, కస్తూర్బా గురుకుల కళాశాలలోని 70 మంది విద్యార్థులు ఈ ఏడాది బల్లికురవలో పరీక్షలకు హాజరు కానున్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు సుధాకరావు తెలియజేశారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



**యర్రగొండపాలెం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**
వివిధ జబ్బులతో పలు వైద్యశాలలో చికిత్స పొందిన పేదవారికి చేయూతనందించడం కోసం ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుండటం తెలిసిందే. ఆదివారం యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన లబ్దిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బాధ్యులు ఎరిక్షన్‌బాబు పాల్గొని సీఎం సహాయనిధి ద్వారా 117 మంది లబ్దిదారులకు మంజూరైన 74,29,754 లక్షల రూపాయలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న బాధితులకు ప్రభుత్వం నుంచి తక్షణ సాయంగా అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంగల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు మల్లిఖార్జున, మండల నాయకులు పేరం రమణారెడ్డి, మాగులూరి వెంకటేశ్వర్లు, కేశినేనిపల్లి మల్లిఖార్జున, వెంకటరెడ్డి, యర్రగొండపాలెం నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈద్గాకు సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



**యర్రగొండపాలెం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**
యర్రగొండపాలెం పట్టణంలోని జామీయ మసీదు దగ్గర ఉన్న ఈద్గాకు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ బాధ్యులు ఎరిక్షన్‌బాబు శంఖుస్థాపన చేశారు. ఈ రహదారికి సుమారు 10 లక్షల నిధులు మంజూరైనట్లు చెబుతున్నారు. ముస్లింల అభివృద్ధి విషయంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు ఇన్‌చార్జి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు మౌలానా హిదయతుల్లా, మౌలానా మహమ్మద్ హుస్సేన్, మౌలానా జుబేర్, మౌలానా హనీఫ్‌లతో పాటు తెలుగుదేశం పార్టీకి చెందిన పార్టీ మండల అధ్యక్షులు వెంగల్‌రెడ్డి, కాపు నాయకులు మహేష్ నాయుడు, ముస్లిం నాయకులు షేక్ ఇస్మాయిల్, మండల పార్టీ నేతలు పేరం రమణారెడ్డి, మాగులూరి వెంకటేశ్వర్లు, కేశినేనిపల్లి మల్లిఖార్జున, వెంకటరెడ్డిలతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కన్నుల విందుగా శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ



**వేటపాలెం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**
వేటపాలెం మండల రామన్నపేట పంచాయతీ పరిధిలోని బాపయ్య నగర్‌లో శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేలాది మంది భక్తుల సమక్షంలో వేద పండితుల మంత్రోచ్చరణతో ఉదయం 10గంటల 18 నిమిషాలకు ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా జరిగింది. శనివారం రోజు ఆలయం ప్రాంతం నుండి ఉత్సవమూర్తి భారీ ఊరేగింపుతో కోలాటాల మధ్య సమీప గ్రామాలలో భక్త సందోహంతో పురవీధులలో ఊరేగగా కన్నుల విందుగా ఉన్న మూర్తికి దారిపొడుగున వేలాది మంది భక్తులు హారతులు కానుకలు ఇస్తూ సాదర స్వాగతం పలికారు. సాయం వేళలో ఆలయ ప్రాంగణంలో గణపతి పూజ, స్తోత్ర పారాయణంతో పాటు ప్రతిష్ఠకు ముందు స్వామివారిని జలదివాసం, ధాన్య దివాసం, శయ్యదివాసం, వంటి పూజలు క్రతువులు నిర్వహించారు. ఆదివారం నాడు ప్రతిష్ఠ సందర్భంగా గణపతి పూజ సిందూర పూజ, ఆకు పూజ, శని దోష, భయాలు తొలగే పూజ, స్తోత్ర పారాయణం నైవేద్యం చెల్లింపులతో పాటు ప్రత్యేక హోమం జరిగింది. దాతలు కోదూరి కిరణ్ కుమార్, తిరుమలశెట్టి కోటేశ్వరరావు, దొగుపర్తి మల్లిఖార్జునరావు, చల్లా జనార్దన్‌రావు, వారి కుమారుడు, ఆక్వా ట్రేడర్స్ తిరుమలరావు కుమారుడు, వారి కుటుంబ సభ్యులు చేతుల మీదుగా ప్రత్యేక పూజల అనంతరం వేద పండితుల మంత్రోచ్చరణతో జై హనుమాన్ అనే భక్తుల నినాదాలతో ఆలయ గర్భగుడిలో శ్రీ అభయాంజనేయస్వామి ప్రతిష్ఠను గావించారు. ఆలయ అభివృద్ది కమిటీ భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్న సంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తిరుమలశెట్టి కోటేశ్వరరావు, అమీరిశెట్టి వెంకటేశ్వర్లు, పోలకం చంద్రశేఖర్, గుత్తి సురేష్, కర్ణ పోలయ్య, బండ్ల బాబు, శ్రీను, మాచర్ల వీర శివాజీ, అమరా మణిబాబు, దోగుపర్తి శ్రీనివాసరావు, దోగుపర్తి రాజేష్, దోగుపర్తి బీమయ్య, వెంకటేశ్వర్లు, వెంకట్రావు, బాచిన కిరణ్, పిచ్చుక భార్గవరావు, దేవన గంగాధర్‌రావు, త్రినాథ్, మెకానిక్ శివ, కమిటీ ప్రతినిధులు, పుర ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# 6వ తరగతిలో ప్రవేశానికి ఆదర్శపాఠశాలల పిలుపు

## - ఈ నెల 24నుంచి ఆన్‌లైన్ ధరఖాస్తు చేయాలి

## - మార్చి12న వ్రాతపరీక్ష - 27న పలితాలు



**కందుకూరు ఫిబ్రవరి 22,ప్రభాతవార్త**
రాష్ట్రంలోని 164 ఆదర్శపాఠశాలలో 2026-27 ఏడాదికిగానూ 6వ తరగతిలో ప్రవేశానికి అర్హులైన విద్యార్థులనుంచి దరఖాస్తులు అహ్వానిస్తున్నారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. ప్రభుత్వ లేదా ప్రైవేటు స్కూల్సులో 2024-25లో 5వ తరగతి చదివిన లేదా 2025-26కాలంలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ నెల 24నుంచి మార్చి 31లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తుచేయాల్సి ఉంది. సంబంధిత దరఖాస్తులను సంబంధిత కళాశాలలో అందచేయాల్సి ఉంది. కందుకూరు నియోజకవర్గంలో వలేటివారిపాలెంలోని చుండి, కందుకూరు మండలంలో జి.మేకపాడు, లింగసముద్రం మండలంలో తిమ్మారెడ్డిపాలెం, ఉలవపాడు మండలంలో వీరేపల్లిలో మోడల్‌స్కూల్సు నిర్వహిస్తున్నారు. ఇందులో ప్రవేశానికి బీసీ మరియు జనరల్ విద్యార్థులు రూ.200లు ఎస్సీ ఎస్టీ విద్యార్థులు రూ.125లు ప్రవేశ రుసుము చెల్లించాల్సి ఉంది. అన్ని అర్హతలుగల విద్యార్థులకు ఏప్రియల్ 12న వ్రాతపరీక్ష నిర్వహించనున్నారు. 27న మెరిట్ జాబితా ప్రకటిస్తారు. 30న ధృవపత్రాలు పరిశీలన ఉంటుంది. అనంతరం ఎంపికైన విద్యార్థులకు ఎంపిక పత్రాలు అందచేస్తారు. స్కూల్సు లో చేర్చుకుంటారు.

### మోడల్‌స్కూల్సులో ప్రత్యేక భోధన :

ప్రభుత్వం గ్రామీణ విద్యార్థులకు ప్రత్యేక భోధన అందించు నిమిత్తం రాష్ట్రంలో 164 ఆదర్శపాఠశాలలను నెలకొల్పిందని చుండి ఆదర్శకళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వరన్ తెలిపారు. 6వ తరగతి నుంచి ఇంటర్‌మీడియట్ వరకు ఆంగ్లంలో విద్యాబోధన చేస్తున్నట్లు తెలిపారు. ఎన్ఎస్ఎస్‌తో పాటు వొకేషనల్ విద్య సైతం అదుబాటులో ఉందన్నారు. ఇందులో సుశిక్షితులైన ఉపాధ్యాయులు, సువిశాల ప్రాంగణం, ఆధునిక సాంకేతికతోకూడిన ప్రత్యేక భోధన, ఉచిత భోజన వసతి సౌకర్యం ఉంటుందన్నారు. కేంద్రరాష్ట్రప్రభుత్వాల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణలో విద్యాబోధన జరుగుతుందన్నారు. ఇందులో చదివిన విద్యార్థులు మంచి భవిష్యత్ అందుకుంటారని తెలిపారు. ఈ ఏడాది 6వ తరగతిలో ప్రవేశానికి ప్రభుత్వం అనుమతించిందన్నారు. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ సూచించారు.

# గుంటి గంగా భవానీ అమ్మవారికి ప్రత్యేక పూజలు



**తాళ్లూరు, ఫిబ్రవరి22, ప్రభాతవార్త**
మండలం లోని తూర్పు గంగవరం పంచాయతీ పరిధిలోని సోమవరప్పాడు గ్రామంలో వెలిసిన జిల్లా లో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్య క్షేత్రం గుంటి గంగా భవానీ అమ్మవారికి ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారిలు మెట్టెల బాలరాజు, పుచ్చకాయల విజయలక్ష్మి అమ్మవారి మూల విరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ అర్చకుడు ఎన్.కామేశ్వరశర్మ, అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చన, గోత్రనామాలు పూజలు నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యాలు, పొంగళ్లు సమర్పించారు. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరొందిన అమ్మవారిని దర్శించు కోవడానికి జిల్లాతో పాటు పలుజిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు పొంగళ్ల పెట్టి, జంతు బలులిచ్చి మొక్కులు చెల్లించారు. ఆలయ ప్రక్కన ఉన్న పుట్ట, నాగ శిలలకు భక్తులు పూజలు చేశారు. అమ్మవారి దర్శించుకున్న భక్తులకు ఆలయ అన్నదాన సత్రంలో అన్నదానం చేశారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో నర్రా నారాయణరెడ్డి, ఆర్ఏలు కాటూరిప్రసాదు, కోటశ్రీనివాసరావు, సిబ్బంది పర్యవేక్షించారు.

# నవోదయ కోచింగ్ సెంటర్లో త్రిసభ్య కమిటీ సమగ్ర విచారణ



**సింగరాయకొండ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**
మండలంలోని మూలగుంటపాడు గ్రామంలో శ్రీ చైతన్య నవోదయ కోచింగ్ సెంటర్లో ఈ నెల 14వ తేదీన కనిగిరికి చెందిన విద్యార్థి తౌషిక్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. తల్లిదండ్రులు ఫిర్యాదు మేరకు ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ నియమించిన త్రిసభ్య కమిటీ ఆదివారం మూలగుంటపాడు గ్రామంలోని శ్రీ చైతన్య నవోదయ కోచింగ్ సెంటర్‌లో సమగ్ర విచారణ చేపట్టింది. డీఈవో సివి రేణుక, ఐసిడీఎస్ పీడీ మాధవి, తహసీల్దార్ ఎన్‌విబి రాజేష్‌లతో కూడిన కమిటీ మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు పలు కోణాల్లో విచారణ కొనసాగించింది. ముందుగా కమిటీ సభ్యులు కనిగిరిలో మృతి చెందిన విద్యార్థి తల్లిదండ్రులను కలిసి వారి వాంగ్మూలాలను నమోదు చేసుకున్నారు. కనిగిరి ప్రగతి స్కూల్ రికార్డులో తౌశిక్ పేరు నమోదు చేసి హాజరు కూడా వేస్తున్నట్లు కమిటీ గుర్తించింది. సింగరాయకొండలోని శ్రీ చైతన్య నవోదయ కోచింగ్‌సెంటర్ యాజమాన్యం, సిబ్బందిని ప్రశ్నించారు. అలాగే తరగతి గదులు, మెస్, టాయిలెట్స్, బాలికల హాస్టల్‌ను పరిశీలించారు. విద్యార్థి ఉరి వేసుకున్నాడని చెబుతున్న బాత్‌రూమ్‌ను ప్రత్యేకంగా తనిఖీ చేసినట్లు సమాచారం. పాఠశాలకు, నవోదయ కోచింగ్ సెంటర్, హాస్టల్ కు ఉన్న ప్రభుత్వ అనుమతులు, కోచింగ్ సెంటర్ నిర్వహణ విధానం, అడ్మిషన్లు, ఫీజుల వసూళ్లు, బ్యాంకు లావాదేవీలు తదితర రికార్డులను కమిటీ క్షుణ్ణంగా పరిశీలించింది. ఈ అంశాలపై నివేదికను సిద్ధం చేసి జిల్లా కలెక్టర్‌కు సమర్పించనున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ నిబంధనలు పాటించని పాఠశాలలు, కోచింగ్ సెంటర్ల పర్యవేక్షణపై పలు ప్రశ్నలు తలెత్తుతున్న నేపథ్యంలో అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# కంటైనర్ లారీని డికొని మినీ వ్యాన్ డ్రైవర్ మృతి



**సింగరాయకొండ, ఫిబ్రవరి 22,ప్రభాతవార్త**
సింగరాయకొండ సమీపంలోని నేషనల్ హైవే 16 పై కందుకూరు వైపు వేళ్ళు ఫ్లైఓవర్‌పై ఆదివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో మినీ వ్యాన్ డ్రైవర్ దుర్మరణం చెందాడు. పోలీసుల వివరాల మేరకు తెనాలి పరిధిలోని నందివెలుగు గ్రామానికి చెందిన ఇగ్గోలు వెంకట సుబ్బారావు మినీ వ్యాన్‌లో పుచ్చకాయల లోడుతో గుంటూరు వైపు వెళ్తున్నారు. ఈ క్రమంలో సింగరాయకొండ జాతీయ రహదారిపై విజయవాడ దిశగా ప్రయాణిస్తుండగా కందుకూరు ఫ్లైఓవర్‌పై ముందుగా వెళ్తున్న కంటైనర్ లారీ అకస్మాత్తుగా వేగం తగ్గించింది. దాంతో వెనుక నుంచి వస్తున్న మినీ వ్యాన్ అదుపుతప్పి లారీని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ వెంకట సుబ్బారావు అక్కడికక్కడే మృతి చెందాడు. లారీ డ్రైవర్ ఒంగోలుకు చెందిన పారా రవికుమార్‌గా గుర్తించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# కందుకూరు మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి - ఎమ్మెల్యే



**కందుకూరు ఫిబ్రవరి 22,ప్రభాతవార్త**
కందుకూరు మున్సిపాలిటీ అభివృద్ధికి శక్తివంచలేకుండా కృషిచేస్తున్నాని స్దానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం పట్టణంలోని 9వ వార్డులో దివి శివలింగప్రసాద్ ఇంటి వద్ద నుంచి తాళ్లూరి రమణయ్య ఇంటి వరకు రూ.28.5 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, సిసి డ్రైన్‌ను ఎమ్మెల్యే నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వార్డు అధ్యక్షుడు కొచ్చర్ల తనూజ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఏడాది ఫిబ్రవరిలో ముఖ్యమంత్రి చంద్రబాబు కందుకూరు పర్యటనకు పర్యటన సందర్భంగా ప్రకటించిన రూ.50 కోట్లలో ఇప్పటికే 20 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ సహకారంతో కందుకూరును నెంబర్ వన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఇంటూరి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.అనూష, తెదేపా నేతలు ఉన్నం వీరాస్వామి, పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, చిలకపాటి మధు, బెజవాడ ప్రసాద్, చదలవాడ కొండయ్య, మహిళానేతకల్లూరి శైలజ తదితరులు పాల్గొన్నారు.

# అధ్వానంగా కందుకూరు కాలేజీ బాలికల హాస్టల్ పనితీరు

## - మెనూ సంగతి దేవుడెరుగు - పచ్చడి మెతులకుతో సరి

## - ఎమ్మెల్యే పరిశీలనలో బాలికల వెల్లడి - వార్డెన్‌లపై అధికారులకు పిర్యాదు చేసిన ఎమ్మెల్యే



**కందుకూరు ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**
కందుకూరు టీఆర్‌టీఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలోని ప్రభుత్వ సాంఘికసంక్షేమశాఖ బాలికల వసతిగృహం పనితీరు అధ్వానంగా ఉంది. ఈ హాస్టల్‌లో ఇంటర్, డిగ్రీతోపాటు నర్సింగ్ చదివేసుమారు 200మంది విద్యార్థినిలు ఉన్నారు. ఈ హాస్టల్‌తోపాటు పట్టణంలోని ఎస్సీ, బీసీ హాస్టళ్ల పనితీరు అధ్వానంగా ఉంది. నిర్వహణ లోప భూయిష్టంగా ఉంది. ఈ నేపద్యంలో ఆదివారం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కాలేజి ఆవరణలోని హాస్టల్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఇద్దరు సంక్షేమాధికారులూ అందుబాటులో లేరు. దీంతో ఎమ్మెల్యే వంటగదిలోకి వెళ్లి ఆహారపదార్దాల నాణ్యతా ప్రమాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థినిలు తమ ఇబ్బందులను ఎమ్మెల్యేకి వివరించారు. మెనూఅసలు పాటించడం లేదని ఫిర్యాదు చేశారు. పచ్చడి మెతుకులతోపాటు అపుడపుడు పప్పువేస్తూ కాలం వెళ్లబుచ్చుతున్నారని ఆరోపించారు. సాయంత్రం వేళల్లో ప్రతిరోజు స్నాక్స్ పెట్టడం మానేశారని చెప్పారు. కనీసం బెడ్స్ కూడా తగినన్ని ఇవ్వడం లేదన్నారు. అందుకే నేలపై పడుకుంటున్నామని తెలిపారు. ఈ సమాచారం తెలుసుకున్న వార్డెన్‌లు హడావుడిగా హాస్టల్‌కి వచ్చారు. దీంతో వారి పనితీరుపై ఎమ్మెల్యే ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. మెనూ ఎందుకు పాటించడం లేదని ప్రశ్నించారు. బాలికల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాలుగా సరుకులు పంపిణీ చేస్తుంటే, ఎందుకిలా ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడి నుంచే ఉన్నతాధికారులకు ఫోన్ చేసి హాస్టల్ పరిస్థితిపై ఫిర్యాదు చేశారు. వార్డెన్లు బాధ్యతారాహిత్యంగా ఉండడం సరికాదన్నారు. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. అనంతరం ఆయన బాలికలకు భరోసా ఇచ్చారు. ఎప్పుడు ఏ ఇబ్బంది వచ్చినా తనకు తెలియచేయాలని ఆయన బాలికలకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు దామా మల్లేశ్వరరావు, షేక్ రఫీ, నల్లూరు సూర్యనారాయణ తదితరులు ఉన్నారు.

# ఆదివారం అర్జీదారులుతో బిజీబిజీగా ఎమ్మెల్యే

## - కిక్కిరిసిన టీడీపీ కార్యాలయం - రూ.28.5లక్షల సీసీ రోడ్డు ప్రారంభం

## - దారికి అక్రమపట్టా అక్రమ రిజిస్ట్రేషన్ - శ్మశానాల అభివృద్ధికి సహకరించండి

## - ఆన్‌లైన్ ఆక్రమాలు తొలగించండి





**కందుకూరు ఫిబ్రవరి 22,ప్రభాతవార్త**
కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదివారం సైతం జనంతో బిజీబిజీగా గడిపారు. అసెంబ్లీ సమావేశాల నేపద్యంలో నియోజకవర్గంలోని ఉలవపాడు లింగసముద్రం, వలేటివారిపాలెం, గుడ్లూరు కందుకూరు తదితర మండలాలనుంచి వివిద పనులపై జనం అర్జీలు చేతపట్టుకొని కార్యాలయానికి వచ్చారు. ఉదయం 8గ॥లనుంచిటీడీపీ కార్యాలయం నుంచి ఎమ్మెల్యేకి వేచిఉన్నారు. దీంతోటీడీపీ కార్యాలయం జనంతో కిక్కిరిసిపోయింది. ఈ నేపద్యంలో ఎమ్మెల్యే పట్టణంలోని 9వ వార్డులో రూ.28.5లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, డ్రెయిన్‌కు ప్రారంభోత్సవ కార్యక్రమంలోపాల్గొన్నారు. తదుపరి పట్టణంలో పలు అధికారిక కార్యక్రమాల్లో బిజీ అయ్యారు. అనంతరం కార్యాలయంకు ఆయన 12గ॥ల ప్రాంతంలో కార్యాలయంకు రాగానే జనం అర్జీలతో చుట్టుముట్టారు. దారి ఆక్రమణలు, భూములు అక్రమఆన్‌లైన్, శ్మశానాల అభివృద్ధి, సీసీరోడ్లు మంజూరు తదితర పనులు నిమిత్తం జనం కార్యాలంలో ఎమ్మెల్యేని కలిసి వివరించారు. సహనంతో వారి సమస్యలు విన్న ఎమ్మెల్యే త్వరితగతిన పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా టీడీపీ సీనియర్‌నేతలు వడ్లమూడి సురేష్, టెలికాం డైరక్టర్ గుర్రం మాల్యాద్రి, షేక్ రఫీ, ముచ్చు ఒంకారయ్య తదితరులు ఉన్నారు.

### దారి ఆక్రమణ ఫేక్ రిజిస్టర్ - ఉలవపాడు ముస్లిం మహిళలు

ఉలవపాడుకు కొత్తూరుకి చెందిన సుమారు 50మంది ముస్లింలు ఎమ్మెల్యేని కలిసి తమ ఘోడు వెళ్లబుచ్చారు. తమ నివాసాల వద్దగల దారిని మద్దసాని నవీన్ క్రిష్ణ, మల్లు ప్రసాద్‌లు ఆక్రమించుకొని ఫేక్ రిజిస్టర్ చేసుకొన్నారని సంతకాల వినతిపత్రాన్నిఎమ్మెల్యేకి అందచేశారు. కొన్నేళ్లుగా తమ పలుకుబడితో తమను తీవ్ర ఇబ్బందులుకు గురిచేస్తున్నారని ఆరోపించారు. దారిని రానివ్వడం లేదని కాలువ తీస్తున్నారని ఆరోపించారు. న్యాయం చేయాలని ఆయనను అభ్యర్ధించారు.

### ఆన్‌లైన్ అక్రమాలు తొలగంచండి : రామచంద్రాపురం కొండారెడ్డి

వలేటివారిపాలెం మండలం రామచంద్రాపురం అంకభూపాలపురంకు చెందిన సుమారు 20మంది ఎమ్మెల్యేని కలిసి ఆన్‌లైన్‌లో అక్రమాలును గురించి వివరించారు. రామచంద్రాపురం 239లో 5-31సెంట్లు, 262/1లో 9ఎకరాలును కొందరు తమపేర అక్రమంగాఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారని ఆరోపించారు. ఇది దేవుళ్ల భూమి అన్నారు. ఈ మేరకు స్దానిక తహసిల్దార్‌కి వినతిపత్రం అందచేసిన ప్రయోజనం లేదని ఎస్.కొండారెడ్డి, చిన్నపరెడ్డి, నాగిరెడ్డి, జయరామిరెడ్డి, ఎస్ మాలకొండారెడ్డి, కె.మాలకొండయ్య తదితరుల సంతకాల వినతిపత్రాన్ని అందచేశారు. ఎమ్మెల్యే తమకు న్యాయం చేస్తానని భరోసా కల్పించినట్లు కొండారెడ్డి తెలిపారు.

### శ్మశానాల అభివృద్ధికి సహకరించండి :

వలేటివారిపాలెం ముస్లింల శ్మశానాభివృద్ధికి సహకరించాలని స్దానిక టీడీపీ నేతలు వలేటి మధు, కొంకారమేష్, కాకుమాని ఆంజనేయులు, గుత్తా మహేశ్వరరావు, వలేటి నరసింహం, సొసైటీ నరసింహం, షేక్ ఖాజావళి, గుత్తా తిరుపతయ్య తదితరులు ఎమ్మెల్యేకి వివరించారు. ఇందుకోసం అందుబాటులో గల పంచాయతీ నిధులను ఉపయోగించాలని సూచించారు. అదేవిధంగా కలవళ్లలో ఆపార్టీ టీడీపీ నేత మోదేపల్లి నారాయణ మాట్లాడుతూ తమ గ్రామంలో సైతం శ్మశానాభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా తిమ్మారెడ్డిపాలెం, మొగిలిచర్ల, లింగసముద్రం, పరకొండపాడు తదితర గ్రామాల నుంచి పలువురు హాజరైనారు.

# ముఖ్యమంత్రి వెలుగొండ ప్రాజెక్టు పర్యటన ఏర్పాట్లను

## పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజాబాబు



**పెద్దదోర్నాల, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈనెల 25వ తేదీన వినుకొండ ప్రాజెక్టును సందర్శించనున్న నేపధ్యంలో ప్రకాశం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఆదివారం పెద్దదోర్నాల మండలం వెలుగొండ ప్రాజెక్టు వద్ద జరుగుతున్న ఏర్పాట్లు అధికారులతో కలిసి పరిశీలించారు. కొత్తూరు గంటవానిపల్లి ప్రాంతాల్లో జరుగుతున్న ఫీడర్ కెనాల్ ఆధునీకరణ, టన్నల్ పనులను సీఎం పరిశీలించనున్నారు. కలెక్టర్ రాజాబాబు అధికారులతో కలిసి హెడిప్యాడ్, సభా ప్రాంగణం, లీడర్ కెనాల్, రోడ్డు పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల సౌకర్యాలపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేలా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. అలాగే ప్రాజెక్టు పనులను కూడా వేగవంతం చేయాలని ఇంజనీరింగ్ అధికారులు కూడా సూచించారు. ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించి సీఎం పర్యటనకు లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, మార్కాపురం సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, వెలుగొండ ప్రాజెక్టు ఈఈ అబుతాలిం, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరక్టర్ నారాయణ, జిల్లా పరిషత్ సీఈఓ చిరంజీవి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాసరావు, పంచాయతీ రాజ్ డీఈ సుబ్బారెడ్డి, విద్యుత్‌శాఖ ఈఈ నాగేశ్వరరావు, ప్రాంతీయ రవాణాశాఖ అధికారి సుశీల, మార్కాపురం డీఎస్పీ యు.నాగరాజు, యర్రగొండపాలెం సీఐ కే.అజయ్‌కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.





# రూ.60లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- మార్కాపురంలో పలు కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి శ్రీకారం
- పట్టణాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు
- ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి



మార్కాపురం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

మార్కాపురం పట్టణ అభివృద్ధికి మరో ముందడుగు పడింది. ఆదివారం ఉదయం 8గంటల నుండి 11గంటల వరకు పట్టణంలోని పలు ప్రాంతాల్లో సుమారు రూ.60లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. పోత్తంశెట్టి వారి వీధిలో సీసీ రోడ్డు, భగత్ సింగ్ కాలనీలో సీసీ రోడ్డు మరియు సీసీ డ్రైన్, డ్రైవర్స్ కాలనీలో సీసీ రోడ్డు, గొర్లగడ్డ ఏరియాలో సీసీ రోడ్డు, ఎస్సీ-బీసీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణాలకు మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి వివిధ రకాల నిధులను కేటాయిస్తోందని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు అవకాశం ఉందని పేర్కొన్నారు. పట్టణాభివృద్ధి మరియు నగర సుందరీకరణే తమ ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావు, వార్డు కౌన్సిలర్లు వక్కలగడ్డ రమ్యస్వాతి సురేష్, నాలి కొండయ్య, శ్రీమతి దొడ్డ భాగ్యమ్మ, హర్షిత బాబి తదితరులు, పట్టణ ప్రముఖులు, వార్డు నాయకులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదు ఉద్యమానికి శంఖారావం

- మార్కాపురంలో నాయకులతో ఇమ్మడి కాశీనాథ్ కీలక సమావేశం



మార్కాపురం, ఫిబ్రవరి 22,ప్రభాతవార్త

జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ కార్యాలయంలో ముఖ్య నాయకులతో సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ హాజరై నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 26నుంచి ప్రారంభంకానుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ప్రతి నాయకుడు, కార్యకర్తబాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. పవన్‌కళ్యాణ్ ఆలోచన విధానం,పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, గత మూడు సంవత్సరాలలో మార్కాపురం నియోజకవర్గం నుంచి నమోదైన సభ్యత్వాల కంటే అధిక సంఖ్యలో ఈసారి సభ్యత్వాలు నమోదు చేయాలని నాయకులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కార్యదర్శి ఎన్‌వి సురేష్, మార్కాపురం శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థాన కమిటీ ధర్మకర్తలు విజయరావు నరసింహారావు, మండ్ల వెంకటయ్య, జిల్లా లీగల్ సెల్ జాయింట్ సెక్రటరీ ఐ శైలజ,మార్కాపురం ఏఎంసీ డైరెక్టర్ పూజాలక్ష్మీ, జనసేన నాయకులు పిన్నెబోయిన శ్రీనివాసులు, ఎంఎన్ రెడ్డి,కంబం వెంకటరమణ, ఉమ్మడి రవీంద్ర,బెల్లంకొండ రామకృష్ణ, షేక్ ఖాసింవలి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లార్డ్ బాడెన్ పావెల్ జయంతి వేడుకలు



మార్కాపురం, ఫిబ్రవరి 22,ప్రభాతవార్త

స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమ వ్యవస్థాపకుడు లార్డ్ బాడెన్ పావెల్ జయంతిని పురస్కరించుకుని ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్న థింకింగ్ డే" వేడుకలను మార్కాపురం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంవత్సరం ఔర్ ఫ్రెండ్షిప్" అనే థీమ్‌తో కార్యక్రమాలు చేపట్టారు. చంద్రయాన్ స్కౌట్ ట్రూప్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, మార్కాపురం వేదికగా ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు చిన్నతనం నుంచే దేశభక్తి,సేవాభావం,క్రమశిక్షణ అలవర్చుకోవాలనిప్రధానోపాధ్యాయులు సూచించారు. గురువులు, తల్లిదండ్రులు, పెద్దలను గౌరవించడం వంటి మంచి అలవాట్లు పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి మార్కాపురం నియోజకవర్గ బీజేపీ నేత పివి కృష్ణారావు హాజరై విద్యార్థులకు దేశభక్తి, సేవా గుణాలు, కష్టపడే తత్వం అలవర్చుకోవాలని స్ఫూర్తిదాయక సందేశం ఇచ్చారు. విద్యార్థి దశలోనే స్కౌట్‌గా కొనసాగి ప్రస్తుతం ఉపాధ్యాయునిగా సేవలందిస్తున్న ఒద్దుల వీరారెడ్డి స్కౌటింగ్‌లోని నియమ నిబద్ధతలు, మంచి గుణాల ప్రాముఖ్యతను వివరించారు. ఉపాధ్యాయులు వినోద్ కుమార్, రామకృష్ణ, కాళంరాజు విశ్వేశ్వరరావు, షేక్ అస్మత్ బి, షేక్ గౌసియా బేగం పాల్గొని విద్యార్థులకు ఆశీర్వాదాలు అందించారు. స్కౌట్ మాస్టర్ సయ్యద్ సమీ ఉల్లాహ్ బాష ఆధ్వర్యంలో స్కౌట్ విద్యార్థులు ప్రార్థన గీత్", స్కౌట్ ప్రామిస్", స్కౌట్ జండా గీత్" ఆలపించి సర్వధర్మ ప్రార్థన"తో కార్యక్రమాన్ని ముగించారు.

## మొబైల్ షాప్ ఓనర్స్ టెక్నీషియన్స్ అసోసియేషన్ టౌన్ కమిటీ ఏర్పాటు



మార్కాపురం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

మార్కాపురం పట్టణంలోని సాయి బాలాజీ స్కూల్ ఎదురు భాగంలో ఉన్న పీవీవీపీ గ్రీన్ గార్డెన్స్ ప్రాంగణంలో మొబైల్ షాప్ ఓనర్స్ టెక్నీషియన్స్ అసోసియేషన్ సాధారణ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ మార్కాపురం టౌన్ కమిటీని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. గౌరవ అధ్యక్షులుగా డీకేఎం రఫీ, అధ్యక్షులుగా కొత్త మాసు మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా షేక్ షరీఫ్, కోశాధికారిగా వెంకట మల్లేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా సయ్యద్ జుబేర్, సహాయ కార్యదర్శిగా ఇండ్ల శ్రీనివాసరెడ్డి లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు, యూనియన్ గౌరవ అధ్యక్షులు డీకేఎం రఫీ మాట్లాడుతూ మొబైల్ షాప్ ఓనర్స్ టెక్నీషియన్స్ అసోసియేషన్‌కు సీఐటీయూ ఎల్లప్పుడూ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. అసోసియేషన్ నియమ నిబంధనలకు సభ్యులందరూ కట్టుబడి ఉండాలని సూచించారు. సభ్యులంతా ఐక్యంగా కలిసిమెలిసి ఉంటే ఎటువంటి సమస్యనైనా సమర్థవంతంగా పరిష్కరించవచ్చని అన్నారు. ఉన్నత విద్యలు పూర్తిచేసి ఉపాధి అవకాశాలు లేక స్వయం ఉపాధిపై ఆధారపడి జీవిస్తున్న మొబైల్ షాప్ యజమానులు, టెక్నీషియన్లకు ప్రభుత్వం తగిన ప్రోత్సాహం అందించాలని కోరారు. అసోసియేషన్ అధ్యక్షులు మురళీకృష్ణ మాట్లాడుతూ సభ్యులు తమ సమస్యలను కమిటీ దృష్టికి తీసుకురావాలని, సభ్యుల ప్రయోజనాల కోసం యూనియన్ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ మహమ్మద్ రఫీ, షేక్ బాషా, కమిటీ సభ్యులు మరియు పట్టణంలోని మొబైల్ షాప్ యజమానులు, టెక్నీషియన్లు పాల్గొన్నారు.

## రైతులు వాణిజ్యపరమైన అంశాలపై అవగాహన పెంచుకోవాలి

- తెలంగాణ పౌల్ట్రీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ వి.భాస్కరరావు



రాచర్ల, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

రైతులు వ్యవసాయం చేస్తూనే తమకు ఆదాయం చేకూర్చుకో గల ఇతర వాణిజ్యపరమైన విషయాలపై అవగాహన పెంచుకోవాలని తెలంగాణ పౌల్ట్రీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ వి భాస్కరరావు తెలిపారు. అమరావతి అనంతపురం జాతీయ రహదారి యడవల్లి వద్ద ఏఐఎఫ్ క్రింద రూ.2కోట్లతో నిర్మించిన గోడౌన్‌ను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక పద్ధతులు ఉపయోగించుకుంటే పౌల్ట్రీ రంగం అభివృద్ధి చెందుతుందని అన్నారు. తాను జంబియాలో కూడా పౌల్ట్రీ రంగం ప్రారంభించానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. విశ్రాంత ఆచార్యులు సూరం నారాయణరెడ్డి మాట్లాడుతూ ఈ గోడౌన్ ను రైతాంగాన్ని దృష్టిలో పెట్టుకొని నిర్మించారని, ఇది వారికి వరప్రసాదం అన్నారు. రైతులు చిన్నచిన్న సంఘాలుగా ఏర్పడి ఆధునిక సమాచారాలపై అవగాహన పెంచుకొని వ్యవసాయ అభివృద్ధి సాగించవచ్చని దీనికి బ్యాంకులు సహకరిస్తాయని బ్యాంకు వారు చెబుతున్నారని అన్నారు. కెనరా బ్యాంక్ విజయవాడ బ్రాంచ్ మేనేజర్ రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ నాబార్డ్ వేర్ హౌసింగ్ వంటి సంస్థలు రైతుల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టాయని, యువత వాటిపట్ల అవగాహన పెంచుకొని తమను సంప్రదిస్తే తమ బ్యాంకులు సహకారం అందిస్తాయన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార విభాగం ప్రధాన కమిషనర్ వజ్జా శ్రీనివాస్ ఈ గోడౌన్ ను ఏర్పాటు చేయడం వల్ల వ్యవసాయదారుల్లో పోటీ తత్వం పెరిగేందుకు దోహదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దప్పిలి వీరారెడ్డి, పర్వత చిన్నరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి

- గుంటక సుబ్బారెడ్డి



మార్కాపురం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్థంతి సందర్భంగా రెడ్డి సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మార్కాపురం మార్కెట్ యార్డ్ సమీపంలోని ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జంక్షన్ వద్ద ఆయన విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమానికి మార్కాపురం నియోజకవర్గ కన్వీనర్ గుంటక సుబ్బారెడ్డి పూలమాల వేసి ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి జోహార్లు" అనే నినాదాలతో వీరుడికి శ్రద్ధాంజలి ఘటించారు. బ్రిటిష్ పాలనకు భయంకరంగా నిలిచిన రెనాటి సూర్యుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి దేశ స్వాతంత్రం కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా త్యాగం చేసిన మహనీయుడని వక్తలు కొనియాడారు. ఆయన వీరచరిత్ర యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పూలు, పూలమాలల కోసం బొమ్మిరెడ్డి సత్యనారాయణ రెడ్డి సహకారం అందించారు. కార్యక్రమంలో కో కన్వీనర్ కర్ణ వెంకట నరసింహారెడ్డి, గౌరవ అధ్యక్షులు వెన్న వెంకటరెడ్డి, మార్కాపురం టౌన్ అధ్యక్షులు తిరుమలరెడ్డి వెంకటరామిరెడ్డి, రూరల్ అధ్యక్షులు కుందూరు రమణారెడ్డి, గోగిరెడ్డి వెంకట నారాయణరెడ్డి, ఆర్‌వి సుబ్బారెడ్డి, రావి చెంచిరెడ్డి, దగ్గుల ఓంకార్ రెడ్డి, గోరంట్ల చిన్న వెంకటరెడ్డి, ఆర్ అండ్ బి రమణారెడ్డి, ఎస్‌వి రమణారెడ్డి, చిట్టిరెడ్డి నరసింహారెడ్డి, చదలవాడ రామిరెడ్డి, కొమ్మిరెడ్డి రామకృష్ణారెడ్డి, బత్తుల వెంకటరెడ్డి, కుందూరు మల్లారెడ్డి, కె బలరాం రెడ్డి, జె నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.రెడ్డి సోదరులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# హ్యూమన్ రైట్స్ - యాంటీ కరప్షన్ అసోసియేషన్

## చీఫ్ కన్వీనర్‌గా పోలేపల్లి లక్ష్మీనారాయణ



మార్కాపురం, ఫిబ్రవరి 22,ప్రభాతవార్త

మార్కాపురం పట్టణానికి చెందిన పోలేపల్లి లక్ష్మీనారాయణ జిఎంఆర్ హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ చీఫ్ కన్వీనర్‌గా నియమితులయ్యారు. గుంటూరులోని ఆర్ఎస్ ప్లాజా వేదికగా జరిగిన కార్యక్రమంలో నేషనల్ ఎంఆర్ హ్యూమన్ రైట్స్ ఏంటి కరప్షన్ ఫౌండేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు గుండారెడ్డి తిరుపతిరెడ్డి, నేషనల్ హ్యూమన్ రైట్స్ సెక్రటరీ తిరుపతి రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మానవ హక్కుల పరిరక్షణతో పాటు అవినీతి నిర్మూలనలో కృషి చేస్తానని తెలిపారు.

# మోదీ నాయకత్వంపై విశ్వాసం

- మార్కాపురంలో బీజేపీలోకి చేరికలు



మార్కాపురం, ఫిబ్రవరి 22,ప్రభాతవార్త

మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో ఈరోజు నరేంద్ర మోదీ నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేస్తూ పలువురు ప్రముఖులు భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో చేరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు పీవీ కృష్ణారావు పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో రిటైర్డ్ ఎస్సై విల్సన్, రిటైర్డ్ ఏఎస్ఐ మెట్ల చెంచయ్య, గుర్రం శ్రీనివాసులు, రామిరెడ్డి సురేష్, రిటైర్డ్ ఆర్మీ చిన్న వెంకటరెడ్డి, సుబ్రమణ్యం, బంగారు బాబు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా పీవీ కృష్ణారావు మాట్లాడుతూ దేశభక్తి, జాతీయ భావంతో యువతి-యువకులు ముందుకు వచ్చి బీజేపీలో చేరి దేశ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల పట్ల ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు డాక్టర్ కిరణ్, దేవిశెట్టి చంద్రశేఖర్, దేశపోయిన శ్రీనివాసులు, ఎం. రామకృష్ణ, గోలా సతీష్, మండల శివప్రసాద్, నాగరాజు, అంబటిపూడి నారాయణమ్మ, బీజేవైఎం నాయకులు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాలు సందర్శించిన సీఐ రామకోటయ్య



కొమరోలు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కొమరోలులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను ఆదివారం గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య స్థానిక ఎస్సై నాగరాజుతో కలిసి సందర్శించారు. పరీక్షల నిర్వహణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను పోలీసు సిబ్బందికి పరీక్షా నిర్వహణ అధికారికి తెలిపారు. అంతేకాకుండా పరీక్షలు జరుగుతున్న సమయంలో పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఉంటుందని ఈ విషయాన్ని ప్రజలు గమనించి ఆ ప్రాంతాలలో గుంపులుగా ఉండవద్దని సీఐ తెలిపారు. అంతేకాకుండా ఇప్పటికే పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లు నెట్ సెంటర్లను స్వచ్ఛందంగా మూసివేయాలని నోటీసులు ఇచ్చినట్లు సిఐ రామకోటయ్య చెప్పారు. పరీక్షా కేంద్రాల వద్ద కాపీలను ప్రోత్సహించేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే అటువంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.

## శనగ పంట వేసిన రైతులు వ్యవసాయ శాఖ సూచనలు పాటించాలి



కొమరోలు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

శనగ పంట వేసిన రైతులువ్యవసాయ శాఖ సూచనలు పాటించాలని మండల వ్యవసాయాధికారి కె రాజశ్రీ తెలిపారు. ప్రస్తుతం మార్కెట్లో శనగల ధర క్వింటా రూ.4800 నుంచి రూ.5వేలు ఉండడం వలన ప్రభుత్వం వారు ఏపీ మార్కెట్ సంస్థ ద్వారా కనీసం మద్దతు ధర క్వింటాకి రూ.5,875లతో కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నదని ఆమె తెలిపారు. మండలంలో శనగ పంట వేసిన రైతులందరూ కూడా తమ గ్రామంలోని రైతు సేవా కేంద్రం లోగల గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి సమగ్ర వ్యవసాయ ధరలు మరియు సేకరణ పర్యవేక్షణ (జహీ)లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ చేయించుకొనుటకు పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డ్ మరియు మొబైల్ నెంబరు తమ వెంట తీసుకొని వెళ్లాలని రైతులకు సూచించారు. రైతులు పండించిన పంటను కొనుగోలుకు తీసుకొచ్చే సమయానికి గింజలు కనీస నాణ్యత పరిమాణాలు కలిగి ఉండాలని తెలుపుతూ గింజలలో తేమ శాతం 14శాతం ఉండేవిధంగా చూసుకోవాలని, పుల్లలు మట్టి పెళ్ళలు రాళ్లు మొదలైనవి లేకుండా ఉండేలా చూసుకోవాలని ఆమె స్పష్టం చేశారు.

# ఆకవీడులో త్రాగునీటి సమస్య తీర్చాలి



రాచర్ల, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

మండలంలోని ఆకవీడు గ్రామంలో నెలకొని ఉన్న త్రాగునీటి సమస్యను తీర్చాలని స్థానిక ప్రజలు ఆదివారం ఒక ప్రకటన ద్వారా అధికారులను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని స్టేట్ బ్యాంక్ వీధిలో సింగిల్ ఫేస్ మోటారు, త్రీఫేజ్ మోటార్లు మరమ్మతులకు గురి కావడంతో నీటి సమస్య ఏర్పడిందని, పాలకులకు అధికారులకు తెలియజేసిన సరిగా స్పందించడం లేదని వారు తెలిపారు. ఉన్నత అధికారులు స్పందించి మరమ్మత్తులకు గురైన మోటార్లను బాగు చేయించి త్రాగునీటి సమస్య తీర్చాలని వారు కోరారు.

# ఘనంగా కందుకూరు గౌతమి స్కూలు వీడ్కోలు



కందుకూరు ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

మానసిక ప్రశాంతతతో 10వ తరగతి పరీక్షలు రాయాలని పట్టణంలోని శ్రీగౌతమి ఐఐటీ ఒలంపియాడ్ స్కూలు నిర్వహకులు మద్దిరాల మాలకొండయ్య విద్యార్థులకు సూచించారు.ఎటువంటి వత్తిడికిలోను కావొద్దన్నారు.ప్రణాళికాబద్ధంగా చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆయన సూచించారు.ఆదివారం సదరు స్కూలు ఆవరణలో 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. మార్చి 16నుంచి ప్రారంభమయ్యే 10వ తరగతి పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధం కావాలని సూచించారు.ఇందులో బాగంగా తెలుగు మ్యాథ్స్ ఉపాధ్యాయులు రమణారెడ్డి,రామాంజనేయులుమాట్లాడుతూ పరీక్షలంటే భయంవద్దన్నారు. ఏడాదిపాటు అభ్యసించిన అంశాలను నెమరువేసుకోవాలని సూచించారు.ఇందులో పాటించాల్సిన మెళువలను విద్యార్థులకు సూచించారు.పరీక్షలంటే జవాబు రాయడంలో విద్యార్థుల ప్రజ్ఞాలబ్దిని పరీక్షించడమేనన్నారు. ఇందుకు అనుగుణంగా సంబంధిత ప్రశ్నకు జవాబు రాయాలన్నారు. ఇందులో నేర్పరితనంను గమనిస్తారని తెలిపారు.వీటిని గమనించి బాగా తెలిసిన ప్రశ్నలకు ముందుగా జవాబులు రాయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మద్దిరాల మాలకొండయ్య పాలడుగు శ్రీనివాసులు, గోపిరెడ్డి శ్రీనివాసులురెడ్డి విద్యార్థులు, పలువురు తల్లిదండ్రులు,బందుమిత్రులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి హాకీ బాల బాలికల జట్టు ఎంపికలు





సంతనూతలపాడు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

రాష్ట్ర స్థాయి హాకీ పోటీలలో పాల్గొనే జిల్లా సబ్ జూనియర్ మాకీ బాలబాలికల జట్ల ఎంపికలను ఆదివారం నాడు సంతనూతలపాడు మండలం మైనంపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎంపిక పక్రియలో పాల్గొన్న క్రీడాకారులకు పోటీలు నిర్వహించి పక్రియలో పాల్గొన్న క్రీడాకారులకు పోటీలు నిర్వహించి ప్రతిభ కనపరిచిన వారితో జిల్లా జట్లను ఎంపిక చేశారు.ఈ ఎంపిక పక్రియను జిల్లా కార్యదర్శి ఏ.సుందర్ రామిరెడ్డి ఆధ్వర్యంలో పీఈటీలుచంద్రశేఖర్,తిరుమలశెట్టి రవికుమార్,పి.రవి ఎంపికలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హాకీ క్లబ్ మైనంపాడు అధ్యక్షులు గొడుగు కాలేశా ఈ పోటీలను ప్రారంభించారు.ఎంపికైన జట్లు త్వరలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని జిల్లా కార్యదర్శి సుందరరామిరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్ ఆకుల బ్రహ్మయ్య, పీఈటీలు, చంద్రశేఖర్, పి.రవి, టి.రవికుమార్, పీడీ వనజ, శ్రీనివాసరావు, కౌసల్య, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, సీనియర్ హాకీ క్రీడాకారులు రాఘవేంద్ర, లింగయ్య, శ్రీను పాల్గొన్నారు.



# స్వచ్ఛఆంధ్ర, స్వర్ణ ఆంధ్రా జాతీయ సేవా పథకం లక్ష్యం




ఒంగోలు,ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

జిల్లా కేంద్రమైన ఒంగోలులోని ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం మరియు ఆదిత్యా కాలేజీ ఒంగోలు యన్. యస్. యస్ వాలంటీర్లు ఆదివారం యన్. యస్. యస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ మండే ప్రయతం దేవ్ కుమార్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద్ర స్వర్ణంధ్ర ఒక రోజు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి. వి. ఆర్.మూర్తి వాలంటీర్లు ఉద్దేశించి మాట్లాడుతూ స్వచ్ఛత యాక్షన్ ప్లాన్ వన్ డే మాసివ్ క్లినిక్ ప్రోగ్రామ్ విజయవంతం చేసినందుకు చాలా సంతోషంగా ఉంది అన్నారు. కొత్తపట్నం సముద్ర తీరాన ఆంధ్రా కేసరి విశ్వ విద్యాలయం యన్. యస్. యస్ వాలంటీర్లు మరియు ఆదిత్య కాలేజీ యన్. యస్. యస్ వాలంటీర్లు సంయుక్తంగా స్వచ్ఛ భారత కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్టర్ ఆఫ్ యూత్ అఫ్ఫైర్స్ మరియు యన్. యస్. యస్ రీజినల్ డైరెక్టరేట్ హైదరాబాద్ సంయుక్తం గా నిర్వర్తించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రా కేసరి విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి. వి. ఆర్ మూర్తి మాట్లాడు తూ దేశం లో ప్రజలందరు ప్లాస్టిక్ ని విరివిగా ఉపయోగిస్తున్నారు అని ఈల్ ప్లాస్టిక్ ను ఉపయోగించటం వలన జల కాలుష్యం, వాయు కాలుష్యం, భూ కాలుష్యం, వాతావరణం ఏర్పడి వాతావరణం సమతుల్యం కోల్పోతుంది అన్నారు.అదే విధంగా సముద్రంలో కొన్ని జీవ రాశులు ప్లాస్టిక్ వలన జీవ మనుగడకు కష్టం గా మారిందని దీని ఫలితంగా జీవ వైవిధ్యం మానవ మనుగడకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని చెప్పారు. దీనిని ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతతో ప్లాస్టిక్ వాడకాన్ని నివారించాలని అన్నారు.విద్యార్థులు మరియు యన్. యస్. యస్ వాలంటీర్లు కమ్యూనిటీ గ్రామాలలోను, పట్టణాల్లోనూ, ప్రజలని చైతన్యం చేస్తూ సమాజం లోని ప్రజలను జాగృతం చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమ నిర్వాహకులు మరియు కార్యక్రమ అధ్యక్షులు ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం. కోఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ అధ్యక్ష ఉపన్యాసం చేస్తూ వాతావరం గ్లోబల్ వార్మింగ్‌కి గురవుతుంది అని వీటిని నివారించాలంటే విద్యార్థులు మరియు యువత, యన్. యస్.యస్ వాలంటీర్లు ప్రజలను చైతన్యం చేయాలని. ప్రపంచం లోని మూడో వంతుల నీరు ఒక వంతు భూభాగం ఉన్నందు వలన భూభాగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మానవుల పై ఉంది గనుక పరిసరాలను భూమిని, నీటిని, కలుషితం కాకుండా వృక్షాలను విరివిగా పెంచి మరియు జీవరాశులను సంరక్షించి వాతావరణ సమతుల్యాన్ని కాపాడుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఆదిత్య డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ కె.సురేష్ యన్.యస్.యస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ యన్ శ్రీనివాస్,ఆంధ్రా కేసరి విశ్వవిద్యాలయం కెమిస్ట్రీ విభాగం అధ్యాపకురాలు యన్.ప్రసన్న లక్ష్మీ, కంప్యూటర్ సైన్స్ విభాగం అధ్యక్షురాలు యం.ప్రభావతి మరియు యన్.యస్. యస్.వాలంటీర్లు సీనియర్ విద్యార్థులు యస్. కె.రెహమాన్, గ్లోరి,జూనియర్ విద్యార్థులు యస్.ఇందుమతి, విద్యాసాగర్, శ్రీకాంత్,రాము,లక్ష్మి, వెంటట్రావు,యన్. యస్.యస్ వాలంటీర్లు విద్యార్థులు పాల్గొని 84 కేజీల ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి కొత్తపట్నం గ్రామపంచాయతీ పారిశుధ్య సిబ్బందికి అందించారు. ఇందులో మెరైన్ సి.ఐ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా బాపట్ల పార్లమెంటు టీడీపీ నేతల ప్రమాణ స్వీకార వేడుకలు



సంతనూతలపాడు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

బాపట్లలో ఆదివారం నాడు బాపట్ల పార్లమెంట్ తెలుగుదేశం భవన నిర్మాణానికి బాపట్ల జిల్లా ఇన్‌చార్జి కే.పార్థసారధి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బాపట్ల పార్లమెంట్ టీడీపీ కమిటీ ప్రమాణ స్వీకారంచేశారు. బాపట్ల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సలగల రాజశేఖర్‌బాబు,జనరల్ సెక్రటరీ నక్కల రాఘవ,ఉపాధ్యక్షులు గొల్లపూడి సుబ్బారావు,బాపట్ల పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధిగా తన్నీరు శ్రీనివాసరావు తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూశాఖ మంత్రి ఏ.సత్యప్రసాద్,బాపట్ల పార్లమెంట్ సభ్యులు టి.కృష్ణప్రసాద్, శాసన సభ్యులు బీఎన్‌విజయ్‌కుమార్,ఏలూరి సాంబశివరావు, ఎంఎం.కొండయ్య,నక్కఆనంద్‌బాబు,వి.వర్మ తదితరులు పాల్గొన్నారు.



# రైలు ప్రమాదంలో జర్నలిస్టు నాగరాజు మృతి

## - సీపీఎం నాయకులు ఘన నివాళి



**కనిగిరి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

కనిగిరి పట్టణానికి చెందిన జర్నలిస్టు నూకతోటి నాగరాజు రైలు ప్రమాదంలో మృతి చెందడం స్థానికంగా తీవ్ర విషాధాన్ని మిగిల్చింది. ఆయన మృతదేహాన్ని కుటుంబ సభ్యులు స్వగ్రామమైన పీసీపల్లి మండలం పెదవరిమడుగుకు తరలించారు. గ్రామంలో విషాధ వాతావరణం నెలకొంది. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పీసీ కేశవరావు, కనిగిరి పట్టణ కమిటీ సభ్యులు నరేంద్ర, నారాయణలు ఆదివారం నాగరాజు పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగరాజు అందరితో ఆప్యాయంగా మెలిగే వ్యక్తి అని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసే బాధ్యత గల జర్నలిస్టు అని పేర్కొన్నారు. రైలు ప్రమాదంలో ఆయన అకాల మరణం చెందడం బాధాకరమని తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ప్రాంతీయ జర్నలిస్టు వర్గాల్లో నాగరాజు మృతి తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. ఆయన సేవలను పలువురు స్మరించుకున్నారు.

## కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి లక్ష రూపాయల విరాళం



**కనిగిరి,ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కోసం రూ.1,00,000 విరాళాన్ని ఆదివారం అమరావతి మైదానంలో శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి అందజేశారు. కనిగిరి మండలం రాగిమనిపల్లికి చెందిన ఎనిమిరెడ్డి బాలకోటయ్య ఈ విరాళాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు కొండా కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు బజాజ్ ఓబుల్‌రెడ్డి, గంగవరపు నాగిరెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఆసుపత్రిలో సదుపాయాల మెరుగుదలకు విరాళం ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. స్థానిక నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు



**కనిగిరి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

వెలిగండ్ల మండలానికి చెందిన గుంటక రఘురామిరెడ్డి కుమార్తె డాక్టర్ లిఖితారెడ్డి, డాక్టర్ వంశీకృష్ణారెడ్డి వివాహ వేడుక ఆదివారం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. బంధుమిత్రులు, ప్రముఖుల సమక్షంలో వివాహ కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ వేడుకకు కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. దంపతులు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి, రెడ్డి కార్పొరేషన్ మాజీ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు గుంటక తిరుపతిరెడ్డి, ముక్కు బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నబాబు - శైలజ వివాహ వేడుకలో దద్దాల నారాయణ యాదవ్



**కనిగిరి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

కనిగిరి మండలం నేలటూరి గొల్లపల్లిలో పెరికె పౌలయ్య- నయోమి దంపతుల కుమారుడు చిన్నబాబు, శైలజల వివాహ వేడుక ఆదివారం ఘనంగా జరిగింది. బంధుమిత్రులు, గ్రామస్తుల సమక్షంలో వివాహ కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ వేడుకకు కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. దంపతులు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కటికల వెంకటరత్నం, గోడి నారాయణరెడ్డి, తాతపూడి సురేష్, దాసరి మాల్యాద్రి, గోన దానయ్య, బింగినపల్లి పెద్ద నాగూర్, పెరికె ఇషాక్, ముండ్లపాటి అబ్రహం, నేలపాటి మనోహర్, ఇంటూరి సురేష్, మంద ఏసు, పెరికె బెంజిమెన్, ఇంటూరు పెద్దయ్య, కుమ్మరికుంట ఇసాక్, పెరికె ప్రకాష్, పెరికె ప్రసాద్, ఇంటూరి దావీదు, పెరికె దాసు, వేమవరపు శాంసన్, పెరికె ఇమ్మానియేలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్

## - సి.ఐ. సుబ్బరాజు వెల్లడి



**అద్దంకి , ఫిబ్రవరి 22,ప్రభాతవార్త**

ఇంటర్ మీడియట్ పరీక్షలు సోమవారం కానున్న నేపద్యంలో ఆయా పరీక్షా కేంద్రాలను అద్దంకి సి.ఐ. సుబ్బరాజు పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆయా పరీక్షా కేంద్రాలు గవర్నమెటు కాలేజి, శ్రీ చైతన్య కాలేజి, విశ్వభారతి కాలేజిల పరిసరాలలో 144 సెక్షన్ విధించినట్లు, పరీక్షా సమయం ముగిసే వరకు పరీక్షా కేంద్రాల పరిసరాలలో వున్న వాప్యార సంస్థలు, జిరాక్స్ సెంటర్‌లు, తదితర వ్యాపారస్తులు అందరూ వాటిని మూసివేసి సహకరించాలని సి.ఐ. సుబ్బరాజు కోరారు.

## తెలుగు సినీ పాట చరిత్రలో అద్వితీయం వాణి జయరాం గాత్రం



**అద్దంకి , ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

ఏ.పి.ఎస్.ఆర్.టి.సి రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక చిన్నిశాంతయ్య, పిచ్చమ్మ సేవాసదన్‌లో ఘంటసాల వెంకటేశ్వరావు స్మారక కళా వేదిక పేరుతో ప్రతిభావంతులు సభ జరిగింది. ఈకార్యక్రమానికి మోటుపల్లి రామదాసు అధ్యక్షత వహించారు. మొదటిగా ఘంటసాల జీవితాన్ని, పాటలు గురించి ఉదాహరణ పూర్వకంగా తెలియచేశారు. అనంతరం ప్రముఖ సినీ గాయకులు వాణి జయరాం, కుమారి మిట్టా వైష్ణవి ప్రసంగించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ "సుమారు 20000 పాటలు పైగా 19 భాషలో విలక్షణంగా ఎందరో సంగీత దర్శకుల సారథ్యంలో, గొప్ప దర్శకుల చిత్రాల్లో అద్వితీయం అనిపించేలా రాణించడం గొప్ప ప్రతిభకు నిదర్శనం అన్నారు. వాణిజయరాం పాడిన శంకరాభరణం, స్వాతిముత్యం, స్వర్ణకమలం, శ్రుతిలయలు, మరోచరిత్రం లాంటి సినిమాల్లో పాడిన పాటలు చరిత్ర సృష్టించాయన్నారు. అదే విధంగా తొలి నాటి నుండి ఆమె గాత్రంలో పలికిన సంగీత గమకాలు ఇంకెవరిలో వినలేమని అనేక సంగీత దర్శకులు విస్తుపోయారు. ఆమె గాత్రంలో పురుడు పోసుకున్న కొన్ని శబ్దాలు అలాగే శాశ్వతంగా మధురంగా ఉన్నాయని కొన్ని పాటలను పాడి వినిపించారు. ఈ కార్యక్రమంలో పి.సి.హచ్. కోటయ్య, చందలూరి నారాయణరావు, అన్నమనేని వెంకట్రావు, ధర్మవరపు శ్రావణ్, పాటిబండ్ల శ్రీమన్నారాయణ, చిన్నపాటి రామాంజనేయులు, యు.దేవపాలన, నిమ్మరాజు నాగేశ్వరరావు, తాళ్లూరి నాగేశ్వరరావు మిట్ట కామేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్ర స్వాముల పట్టాభిషేకాన్ని జయప్రదం చేయాలి

### - జిల్లా అధ్యక్షులు చెన్నుపల్లి పిలుపు



**అద్దంకి , ఫిబ్రవరి 22,ప్రభాతవార్త**

అద్దంకి కాకాని పాలెం గల శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవస్థానములో. దేవస్థాన కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రకాశం జిల్లా విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసచారి పాల్గొని మాట్లాడుతూ భవిష్యత్తు కాలజ్ఞాన రచన కర్త శ్రీశ్రీశ్రీ జగద్గురుమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం కడప జిల్లా, కంది మల్లయ్య పల్లె ( బ్రహ్మంగారి మఠం )లో వేంచేసి వున్న మఠానికి 8వ తరం12వ మఠాధిపతులుగా.శ్రీ శ్రీ శ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వాముల 26వ తేదీన 12వ మఠాధిపతిగా పట్టాభిషేకం మహోత్సవ కార్యక్రమం జరుగుతుందని, అద్దంకి గురించి అద్దంకి 12 ఆమడ పట్టణం అవుతుందని, బ్రహ్మంగారి కాలజ్ఞానంల పొందుపరిచి ఉన్నారు.మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారంతో అద్దంకి పట్టణ స్థాయికి వచ్చిన విషయాన్ని మనమందరం చూస్తూ ఉన్నాము. స్వామి వారువ్రాసిన కాలజ్ఞానంలోని విషయాలు ఇప్పటికీ చాలా జరుగుతూ ఉన్నవి భవిష్యత్తులో జరుగుతాయని నిదర్శనం. మహనీయుని మఠం మఠాధిపతుల పట్టాభిషేక మహోత్సవానికి భక్తులెల్లరు పాల్గొని కార్యక్రమాన్ని వీక్షించి స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని. పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థాన అభివృద్ధి కమిటీ చైర్మన్ పొన్న పల్లి బ్రహ్మానందం, కార్యదర్శి మిద్దెబోయిన ఆంజనేయరాజు, ధర్మకర్త అనంత వెంకట సుబ్బారావు, సభ్యులు అనంతు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఏలూరు వీర బ్రహ్మాచారి, భక్తులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ కంట్రోలర్ అధికారి సింగరకొండలో పూజలు





**అద్దంకి , ఫిబ్రవరి 22,ప్రభాతవార్త**

సింగరకొండ శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో ఆదివారం ఎన్టీఆర్ జిల్లా అసిస్టెంట్ డ్రగ్ కంట్రోలర్ పారా శ్రీరామ్మూర్తి కుటుంబ సమేతంగా స్వామివారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అర్చకులు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదములు అందజేసినారు. పాలక మండల అధ్యక్షులు చుండూరి మురళీ సుధాకర్‌రావు స్వామివారి ఫోటో, శేష వస్త్రము ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అద్దంకి మెడికల్ అసోసియేషన్ సభ్యులు చవట శ్రీనివాసరావు , నాగసూరిబాలకృష్ణ, కొత్త మాసు సుధాకర్, క్రాంతి గ్రూప్స్ ఆఫ్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలు సందర్శించిన దర్శి సీఐ రామారావు





**దర్శి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

నేటి నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న నేపధ్యంలో దర్శి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఝాన్సీ జూనియర్ కాలేజీ, గీతాంజలి జూనియర్ కాలేజీ, లయోలా జూనియర్ కాలేజీ, తాళ్లూరులోని గవర్నమెంట్ జూనియర్ కాలేజీ సెంటర్‌ని ఇతర ఇంటర్మిడియట్ పరీక్ష కేంద్రాలను ఆదివారం దర్శి సీఐ వై.రామారావు సందర్శించారు. పరీక్షల నిర్వహణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను పోలీసు సిబ్బందికి పరీక్షా నిర్వహణ అధికారికి తెలిపారు. పరీక్షలు జరుగుతున్న సమయంలో పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఉంటుందని ఈ విషయాన్ని ప్రజలు గమనించి ఆ ప్రాంతాలలో గుంపులుగా ఉండవద్దని తెలిపారు. అంతే కాకుండా ఇప్పటికే పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లు, నెట్ సెంటర్లను స్వచ్ఛందంగా మూసివేయాలని నోటీసులు ఇచ్చినట్లు సీఐ వై.రామారావు చెప్పారు. పరీక్షా కేంద్రాల వద్ద కాపీలను ప్రోత్సహించేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే అటువంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



**దర్శి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

చిలకలూరిపేటలో ఆదివారం టీడీపీ నాయకులు దొడ్డపనేని శివరామప్రసాద్- హిమబిందు కుమారుని వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేసిన దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ వారితో పాటు మాచర్ల శాసనసభ్యులు జులకంటి బ్రహ్మానందరెడ్డి స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

# శివయ్య కుటుంబ సభ్యులకు పరామర్శ

## - మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు



**వలేటివారిపాలెం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

మండల పరిధిలోని శాఖవరంలో టీడీపీ కార్యకర్త వడ్లమూడి లక్ష్మీ నారాయణ మృతి చెందిన విషయం విధితమే. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు ఆదివారం వారి నివాసానికి వెళ్లి.. కుమారుడు శివయ్య, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట వడ్లమూడి రామకృష్ణ, వడ్లమూడి వెంకటేశ్వర్లు, పాండు ఉన్నారు.

## ఉపాధ్యాయులు దోర్నాల కొండారెడ్డి కుమార్తె, అల్లుడిని ఆశీర్వదించిన తహసీల్దార్



**కొనకనమిట్ల, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

పొదిలిలోని బ్యాంకు కాలనీ నందు ఉపాధ్యాయులు దోర్నాల కొండారెడ్డి,హైమావతిల కుమార్తె రేవతి వివాహాన్ని పురస్కరించుకుని ఆదివారం పొదిలి మండల తహసీల్దార్ కృష్ణారెడ్డి దంపతులు హాజరై నూతన వధూవరులు రేవతి, పవన్ సాయి కుమార్‌రెడ్డిలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బంధువులు రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ లక్ష్యంగా కార్డన్ సెర్చ్ నిర్వహించిన పోలీసులు

### - సరైన పత్రాలు లేని 29 మోటార్‌సైకిళ్ళు , 5 ఆటోలు పోలీసులు స్వాధీనం

### - డ్రగ్స్‌కు దూరంగా వుంటామని కాలనీ వాసులచే ర్యాలీ, ప్రతిజ్ఞ

### - డిఎస్‌పి ఆధ్వర్యంలో నిర్వహణ










**అద్దంకి , ఫిబ్రవరి 22,ప్రభాతవార్త**

శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడమే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్., ఆదేశాల మేరకు దర్శి డిఎస్పీ బి. లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో అద్దంకి పట్టణంలోని గరటయ్య కాలనీ పరిసర ప్రాంతంలో విస్తృత స్థాయిలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో దర్శి డిఎస్పీ లక్ష్మీనారాయణ, అద్దంకి సీఐ సుబ్బరాజు, ఎస్సైలు, 38 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ పరికరాల ద్వారా అనుమానితుల తనిఖీ చేశారు. తనిఖీలలో భాగంగా గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నిల్వ, విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించి ఇళ్లు, దుకాణాలు, ఇతర ప్రదేశాలను సోదాలు చేశారు. సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని 29 మోటార్‌సైకిళ్లు, 5 ఆటోలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. కొందరు వాహన యజమానులకు చలానాలు విధించారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణ, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, సైబర్ నేరాలు, కొత్త చట్టాలు, మహిళలపై నేరాలు, వాటి శిక్షల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం డ్రగ్స్ వద్దు బ్రో" అనే నినాదంతో స్థానిక ప్రజలతో కలిసి గంజాయికి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. యువత, వ్యాపారులు, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని గంజాయిని పారదోలుదాం - డ్రగ్స్ నిర్మూలనకు కట్టుబడుదాం" అంటూ ప్రతిజ్ఞ చేశారు.దర్శి డిఎస్పి బి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గంజాయి, మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిగత జీవితానికే కాకుండా కుటుంబాలు, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి విద్య, క్రీడలు, ఉపాధి వంటి వాటిపై దృష్టి సారించాలని సూచించారు. డ్రగ్స్ విక్రయం లేదా వినియోగానికి పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్డాన్ సెర్చ్ లో బల్లికురవ ఎస్సై నాగరాజు, సంతమాగులూరు ఎస్సై పట్టాభి రావు, కొరిశపాడు ఎస్సై సురేష్, కె.కె. మెట్ల ఎస్సై రఫీ, తాళ్లూరు ఎస్సై మల్లికార్జున, దొనకొండ త్యాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు



**పొన్నలూరు ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన పొన్నలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేటి నుండి జరగనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని పొన్నలూరు ఎస్సై పి.సత్యనారాయణ తెలిపారు. ఆదివారం ఆయన పరీక్షా కేంద్రాన్ని, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పరీక్షా కేంద్రం వద్ద తగిన చర్యలు తీసున్నామన్నారు. అదేవిధంగా పరీక్షా కేంద్రం వద్ద 144వ సెక్షన్ విధించడం జరిగిందని విద్యార్థులు తప్ప ఇతరులు ఎవరికి ప్రవేశం లేదని ఆయన తెలిపారు. మాస్ కాపీయింగ్, అవకతవకలు, అసాంఘీకమైన కార్యక్రమాలు జరగకుండా చూసుకుంటూ విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పారదర్శకంగా పరీక్షలు రాయాలని కోరారు.

# కన్నుల పండుగగా టీడీపీ కార్యాలయం శంకుస్థాపన

### - అతిరధ మహారధుల సమక్షంలో నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

### - తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే శ్రీరామరక్ష

### - నిజాయితీ నికార్సైన కార్యకర్తలు తెలుగుదేశం సొంతం

### - ప్రమాణ స్వీకారం మహోత్సవంలో మంత్రులు, ఎమ్మెల్యేలు





**మార్టూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీకి మరో చారిత్రాత్మక ఘట్టంగా నిలిచే కార్యక్రమం ఆదివారం బాపట్లలో అంగరంగ వైభవంగా జరిగింది. బాపట్ల పార్లమెంట్, నియోజకవర్గ నూతన కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం,అలాగే బాపట్ల పార్లమెంట్ నూతనకమిటీ ప్రమాణస్వీకార మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. కొత్త కంకటపాలెం సమీపంలో దివ్య ముహూర్తం లో వేదపండితుల మంత్రోచ్చరణ ల మధ్య అతిరధ మహారధుల సమక్షంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వేద పండితులు పూర్ణకుంభంతో ముఖ్య అతిధుల కు ఘన స్వాగతం పలికారు.

**ప్రముఖుల సమక్షంలో శుభారంభం :**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బాపట్ల జిల్లా ఇన్‌చార్జి మంత్రి, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద్‌బాబు, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్ కుమార్ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు సలగల రాజశేఖర్‌బాబు, ప్రధాన కార్యదర్శి నక్కల రాఘవ తదితరులు హాజరై భూమి పూజలో పాల్గొన్నారు. అదే విధంగా కార్పొరేషన్ చైర్మన్లు, డైరక్టర్లు, జిల్లా నాయకులు, పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు.

**కార్యకర్తలే పార్టీకి శ్రీరామ రక్ష :**

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిజాయితీ నికార్సైన కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ సొంతం.కార్యకర్తలే పార్టీకి శ్రీరామరక్ష అని అన్నారు.కోటి సభ్యత్వాలు కలిగిన ఏకైకపార్టీ తెలుగు దేశమేనని, ప్రజల కోసం పని చేసే వ్యక్తులకు ఈ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ఆవిర్భావం నుండి చంద్రబాబు, లోకేష్ సమర్ధ నాయకత్వంలో పార్టీ ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతోందని తెలిపారు. ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా కార్యకర్తలు నిద్రాహారాలు మాని పార్టీ కోసం కృషిచేశారని కొనియాడారు.పార్టీ కార్యాలయం ప్రతి కార్యకర్తకు దేవాలయం లాంటిది.అధికారంలో ఉన్నా లేకున్నా తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ప్రజల పక్షానే నిలుస్తుందని స్పష్టం చేశారు.

**వైసీపీపై విమర్శలు :**

గత పాలకులు రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టారని, అబద్దాల పునాదులపై ఏర్పడిన పార్టీ వైసీపీ అని విమర్శించారు. ప్రజలు జగన్‌కు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదని, దేవుడి పేరుతో కూడా రాజకీయాలు చేయడం సరికాదని మండిపడ్డారు.

**అంగరంగ వైభవంగా ప్రమాణ స్వీకారం :**

భూమి పూజ అనంతరం వేలాది మంది కార్యకర్తల సమక్షంలో బాపట్ల పార్లమెంట్ నూతన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. నినాదాలతో సభా ప్రాంగణం మార్మోగింది. అనంతరం ముఖ్య అతిధులకు, కమిటీ సభ్యులకు పూలమాలలు, శాలువాలతో ఘన సత్కారం నిర్వహించారు. బాపట్లలో జరిగిన ఈ కార్యాలయ శంకుస్థాపన, కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. భవిష్యత్ రాజకీయాలకు బాపట్ల కేంద్రంగా మారబోతుందనే సందేశాన్ని ఈ కార్యక్రమం స్పష్టంగా చాటింది. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపు మేరకు పర్చూరు నుంచి వందలాది వాహనాలలో వేలాది మంది కార్యకర్తలు భారీ ర్యాలీగా సభ ప్రాంగణానికి చేరుకున్నారు.

## ఘనంగా బీవీ సుబ్బయ్య పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన వేడుకలు




**సంతనూతలపాడు, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**

సంతనూతలపాడు మండలం పాలకేంద్రం సమీపంలో గల ఏవన్ విడిది ఫంక్షన్ హాల్ నందు ఆదివారం నాడు పేర్నమిట్టలోని బీవీ సుబ్బయ్య పాఠశాల పూర్వ విద్యార్థులు ఆధ్వర్యంలో ఘనంగా ఆత్మీయ సమ్మేళన వేడుకలు జరిగాయి. దూర ప్రాంతాల్లో ఉంటున్న అప్పటి పూర్వ విద్యార్థులు ఈ సందర్భంగా ఈ సమ్మేళన వేడుకల్లో ఒకరినొకరు కలుసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మాస్టర్ సుబ్బయ్య 103వ జయంతి వేడుకల్లో భాగంగా వివిధ ప్రాంతాల నుండి అప్పటి పూర్వ విద్యార్థులు ఈ వేడుకలకు తరలివచ్చారు. 1991 సంవత్సరం 10వ తరగతి బ్యాచ్, 1992-93 ఇంటర్మీడియట్ బ్యాచ్ ఆధ్వర్యంలో ఈ ఆత్మీయ సమ్మేళన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యాయులు నల్లూరి కృష్ణారావు, కేవీ శేషయ్య,వాకా వెంకటేశ్వరరెడ్డి, గోవర్ధన్, ఆంజనేయులు, యోహాన్‌రెడ్డి, సాల్మన్, రమణయ్య, నాగేశ్వరరావు,మన్నం సుబ్బారావు తదితరులను పూర్వ విద్యార్థులు సత్కరించారు. ఇందులో భాగంగా మాస్టర్ సుబ్బయ్య పాఠశాల పూర్వ విద్యార్థులు ఇటీవల పేదరికంలో ఉన్న పూర్వ విద్యార్థుల కుటుంబాలకు నాలుగు లక్షల 50 వేల రూపాయలతో విద్య, వైద్య పరంగా చేయూతనందించారు. అదే విధంగా కొండపి మండలం కట్టుబడివారిపాలెం చెందిన ఫైన్ ఆర్ట్స్ విద్యార్థికి ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు విద్యా నిమిత్తం చేయూతను అందించారు. అదేవిధంగా మాస్టర్ సుబ్బయ్య కాంస్య విగ్రహాన్ని పేర్నమిట్టలోని పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసేందుకు ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తీర్మానించారు. ఇందు నిమిత్తం పాఠశాల సెక్రటరీ కరస్పాండెంట్ బొడ్డు కోటిలింగంతో పూర్వ విద్యార్థులు ఫోన్లో మాట్లాడి అనుమతి తీసుకున్నారు. ఈ విగ్రహం ను మాస్టర్ సుబ్బయ్య పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు చేయూతతో ఏర్పాటు చేయాలని నేటి పూర్వ విద్యార్థులు సమావేశంలో తీర్మానించారు. ఈ కార్యక్రమాన్ని అసోసియేషన్ ప్రెసిడెంట్ వాకా హనుమంతరావు, పూర్వ విద్యార్థులు ఆరికట్ల శ్రీనివాసరావు, మిరియాల హరిబాబు, కందుల హనుమంతరావు, ఈదర విష్ణువర్ధన్ తదితరులు పర్యవేక్షించారు.

## లక్ష్మీ నారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే ఇంటూరి



**వలేటివారిపాలెం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

మండల పరిధిలోని శాఖవరం గ్రామంలో టీడీపీ కార్యకర్త వడ్లమూడి లక్ష్మీ నారాయణ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదివారం మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తమ కుమారుడు శివయ్య, ఇతర కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు.

